ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543
ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 : సంచిక 86 | విజయవాడ, సెప్టెంబరు 26, 1968 గురువారం | 6 పేజీలు : 12 పైసలు

Dept. of Information & Public Relations, Hyd.
Telephone : 4343

121207

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

నర్కుయ్యలేవన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో.బా.నం. 334 విజయవాడ-2.

ముక్కుపచ్చలారని కథకుడు

లండన్, సెప్టెంబర్ 25—నాలుగు సంవత్సరాల వయస్సు గల డేవిడ్ ఆస్రిన్ కథారచయిత అయ్యాడు. అతడు తన తల్లికి ఆశువుగా ఒక కథ చెప్పగా, ఆమె దాన్ని టైపుచేసి బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌కు పంపింది. ఈ కథనుంచి వారు టెలివిజన్ ఫిలింను తయారుచేస్తారట. పాపం, ఈ చిన్నారికి హృదయ కోశంలో రంధ్రం వున్నందున, త్వరలో దానికి శస్త్ర చికిత్స చేయబోతున్నారు.

ఇంద్రప్రస్థభవన్ సంఘటనలు: పోలీసు అధికారి సస్పెన్షన్

మంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశం ముగిసిన పిదప శ్రీ వై. బి. చవన్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి:

జనరల్ అసెంబ్లీ సమావేశ ప్రారంభం

అధ్యక్షులుగా గ్వాటెమాలా విదేశాంగ మంత్రి శ్రీ ఆర్నేల్ ఏకగ్రీవంగా ఎన్నిక

స్వాజీల్యాండ్‌కు ప్రపంచ సంస్థలో సభ్యత్వం మంజూరు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 25—

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 23 వ సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైంది

గ్వాటెమాలన్ విదేశాంగ మంత్రి ఎమిలియో ఆర్నేల్స్ కేటలాన్ ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు

అధ్యక్షులుగా వదలివిరమణ చేస్తున్న రుమేనియన్ విదేశాంగ మంత్రి శ్రీ కార్నీలియూ మానెస్కూ సమావేశంలో తొలి వచనాలు చెబుతూ, ప్రపంచంలోని వివిధ జాతుల మధ్య సహకార, సామరస్య సాధనంగా సమితిని పటిష్ఠం చేయాలని సూచించాడు.

ప్రపంచంలో ఏప్రాంతంలోనైనా విరవధికంగా ఉద్రిక్తత కొనసాగిన ఎడలో పరిస్థితి విషమించి, మానవాళికి ఎట్టి కొత్త ఉపద్రవాలు కలుగగలవో చెప్పలేం. మధ్య ఆసియా సంక్షోభాలు స్పష్టంగా నిరూపించాయని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సంబంధాలలో ఐక్యరాజ్య సమితి ప్రణాళికలో పొందుపరచిన ఉన్నత లక్ష్యాలను పాటించడం అత్యావశ్యకమని అంటే స్వాతంత్ర్యాన్ని, జాతీయ సార్వభౌమాధికారాన్ని, సమానమైన హక్కులను అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనకుండా వుండడాన్ని ప్రతి సభ్య దేశం గౌరవించాలని శ్రీ మానెస్కూ ఉద్బోధించాడు.

అంతర్జాతీయ జీవనంలో నీతిబద్ధమైన అనోన్య విశ్వాసయుతమైన పరిపాలన వర్ధిల్లాలన్న మానవకోటి అభిమతం నెరవేరాలన్న ఇట్టి ఆదర్శాలను పాటించడం అవశ్యకమని ఆయన హితవు తెలిపాడు.

తర్వాత సర్వదేశ అంగీకారయోగ్యంగా గ్వాటిమాలన్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్నేల్స్ వచ్చే సంవత్సరానికి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఆయనకు 119 వోట్లు లాగా, చిలీ ప్రతినిధి శ్రీ జోసవినెరా, ఈక్వెడార్ ప్రతినిధి శ్రీ లియోపాల్డో బెనెట్రాలకు ఒక్కొక్కటి చొప్పున వోట్లు వచ్చాయి. ఒకరు వోటింగ్‌కు గైర్‌హాజరు కాగా, మరొకరి వోటు చెల్లలేదు.

శ్రీ ఆర్నేల్స్ సమావేశానికి అధ్యక్షత వహించగానే స్వాజీల్యాండ్‌కు సభ్యత్వ మిచ్చే సమస్యను చేపట్టి దాని దరఖాస్తును అంగీకరించడానికి జనరల్ అసెంబ్లీ పరయించింది.

బిటన్, లెసొతో, అమెరికా, చిలీ, బెల్జియా, స్వీడన్, సిరియా, అల్జీరియా ప్రతినిధులు శ్రీ ఆర్నేల్స్‌కు, స్వాజీలాండ్‌కు అభినందనలు తెలిపారు

నిమ్మట కొత్త అధ్యక్షులు శ్రీ ఆర్నేల్స్ జనరల్ అసెంబ్లీ కమిటీల అధ్యక్షుల ఎన్నికను నేటికి వాయిదా వేశారు.

నాటుబాంబును మద్రాసుకు పంపిన వైనం

పరీక్షల నిమిత్తమై

విజయవాడ, సెప్టెంబర్ 25— సెప్టెంబరు 20 వ తేదీన రైలుపట్టాలపై కనుగొనబడిన నాటుబాంబును పరిశోధన నిమిత్తమై మద్రాసుకు పంపారు.

దీనిని పరిశీలించిన ప్రేలుడు పదార్థాల పరీక్షాధికారి ఈ బాంబును లోపల భాగంలో గల లోపలి పాత్రలో తుపాకి మందు కూరబడి వున్నట్టు, అందులో నాలుగు అడుగులు దారుగల ఫ్యూజు తీగ వున్నట్టు కనుగొన్నట్టు తెలుస్తున్నది.

ఇదొక విద్రోహ చర్యగా భావించి పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంతవరకు అరెస్టులు ఏమీ జరుగలేదు.

లోకంతీరు

"ఆఫీసుకు టైమయింది ఇంకా నీ వంట కాలేదు నువ్వు కూడా "పని నెమ్మది" సమ్మె చేస్తున్నావా యేం?"

ఉద్యోగులపట్ల ప్రవర్తించిన తీరుపై సమగ్రంగా దర్యాప్తు అవసరమని మంత్రుల అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—

ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లో ఈ నెల 19 వ తేదీన పోలీసుల అత్యాచారాలు జరిపిన సంఘటన సందర్భంగా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మొహిందర్‌సింగ్‌ను కేంద్ర హోంశాఖ సస్పెండ్ చేసినట్టు తెలుస్తున్నది.

నేటి ఉదయం హోంమంత్రి శ్రీ చవన్ మంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటు చేసి, ఈ విషయాన్ని తెలియజేశారు.

ఇంద్రప్రస్థ భవన్‌లో పోలీసులు అత్యాచారాలు జరిపిన సంఘటన గురించి ఇంకా దర్యాప్తు జరిపే అవకాశాలను, విధానాన్ని గురించికూడా సమావేశంలో చర్చించినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీ డిప్యూటీ కమిషనరీ శ్రీ బి. ఎస్. టాండన్ కేవలం ప్రాథమిక దర్యాప్తు మాత్రమే జరిపారు.

పూర్తి వివరాలు బయటపెట్టి, ప్రజలను సంతృప్తిపరచడానికి ఢిల్లీ పాలకవర్గంలో ఎట్టి సంబంధంలేని ఒక వ్యక్తిచే ఇంద్రప్రస్థ భవన్ సంఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలన్న అభిప్రాయాన్ని సమావేశం వ్యక్తం చేసింది.

ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ వివేదికపై మంత్రిత్వ శాఖ ఎర్రయం గురించిన అధికార ప్రకటన నేటి సాయంత్రం విడుదల చేస్తారు.

నేటి ఉదయం జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశానికి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ, శ్రీ సత్యనారాయణ సిన్హా, శ్రీ జగన్నాథరావులు హాజరయ్యారు.

ఇంద్రప్రస్థ భవన్ సంఘటనలు

అనధికార సంఘంచే దర్యాప్తు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— ఇంద్రప్రస్థ భవన్‌లో 19వ తేదీన పోలీసులు లాఠీ చార్జీ జరిపిన సంఘటనపై ఇద్దరు ప్రముఖ న్యాయవేత్తలు శ్రీ సర్జూప్రసాద్, శ్రీ పురుషోత్తమ ట్రికుందాస్‌లు నిన్న సాయంత్రం అనధికార దర్యాప్తు ప్రారంభించారు.

సమాచార భారతి వార్తాసంస్థకు చెందిన విలేకరిని, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ ఉద్యోగులతోసహా అయిదుగురి నుంచి సాక్ష్యాలను సేకరించారు. వీరు తమకు తగిలిన గాయాలను కూడా దర్యాప్తుసంఘానికి చూపించారు.

జనసంఘం విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—ఇంద్రప్రస్థ భవన్‌లో 19 వ తేదీన పోలీసులు జరిపిన అత్యాచారాల విషయమై వ్యాపక విచారణ జరిపించాలన్న కోర్కె "రాజకీయ ప్రేరితమైన"దని హోంమంత్రి శ్రీ వై. బి. చవన్ చేసిన ప్రకటన "పూర్తిగా విరోధాభాసం"గా జనసంఘం నేడు స్పష్టం చేసింది.

ఇంద్రప్రస్థ భవన్‌లో పోలీసులు అత్యాచారాలు జరిపిన సంఘటనను రాజకీయాలకు దూరంగా వుంచాలంటే, దానిని స్వతంత్రమైన న్యాయవిచారణ సంస్థకు అప్పగించాలని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మహావీర్ నేడొక ప్రకటనలో స్పష్టం చేశారు.

శ్రీ మధులిమాయే ప్రకటన

అహ్మదాబాద్, సెప్టెంబర్ 25— ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన హోం మంత్రిగా వ్యవహరించడంలో పూర్తిగా విఫలమైనందున హోం మంత్రి శ్రీ వై. బి. చవన్ వెంటనే రాజీనామా చేయాలని పార్లమెంటులో సంయుక్త సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయే నేడు గట్టిగా కోరారు.

శ్రీ మధులిమాయే నేటి ఉదయం ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, అనేక రాష్ట్రాలలో ఏర్పడిన రాజ్యాంగ సంక్షోభాలను పరిష్కరించడంలో హోంమంత్రి విఫలులయ్యారని ఆరోపించారు.

రాష్ట్రపతి పరిపాలన క్రిందవున్న రాష్ట్రాలలో కేంద్ర హోం మంత్రిగా శ్రీ వై. బి. చవన్ పరిపాలన రాజకీయ పరిగణనల ప్రాతిపదికపై నడుస్తున్నదని శ్రీ లిమాయే విమర్శించారు.

రాజీనామా చేయడానికి హోం మంత్రి నిరాకరించే పక్షంలో, హోం మంత్రికి వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించగలనని శ్రీ లిమాయే ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పోస్టల్ ఉద్యోగుల పని నిలుపుదల

రెండవ రోజు ఆందోళనకొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 25—

రాష్ట్రంలోని అనేక కేంద్రాలలో ఆర్. ఎం. ఎస్. విమాన మెయిల్ సర్వీసులలోని ఉద్యోగులు రెండవ రోజు నేడు కూడా బైఠాయింపు సమ్మె చేయడం మూలంగా ఆ కేంద్రాలలో పని స్థంభించిపోయింది.

ఇద్దరు సార్టర్లను సస్పెండ్ చేయడంతో బేగంపేట విమానాశ్రయంలోని సార్టింగ్ కార్యాలయం ఉద్యోగులు నిన్న మధ్యాహ్నం నుంచి బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

దానితో నగరంలోని అన్ని ఆర్.ఎమ్.ఎస్. కార్యాలయాలకు, విజయవాడ, గుంటూరులలోని కార్యాలయాలకు కూడా యీ సమ్మె విస్తరించింది.

నగరంలోని వివిధ తపాలా కార్యాలయాలలో నిన్న మధ్యాహ్నం నుంచి సుమారు పెయ్యి తపాలా సంచులు విల్వ ఉండిపోయినట్టు సంయుక్త కార్యాచరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ఉద్యోగులపై చర్య తీసుకున్న కార్యాలయాలలోనే ఈ బైఠాయింపు కూడా అయిన తెలియజేశారు. మిగిలిన సంతితపాలా కార్యాలయాలలో వివిధ సమస్యలపై పని కార్యక్రమం అమలు జరుపుతున్నట్టు కూడా ఆయన చెప్పారు.

వివిధ సమస్యల మేరకు పని ఉద్యమం మూలంగా నగరంలోని నాలుగు ప్రధాన తపాలా కార్యాలయాలలో దాదాపు పదివేల అట్టి కర్స్ నిలబడిపోయాయని శ్రీ రెడ్డి చెప్పారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ విధానానికి మూడవక్లాసు తపాలా ఉద్యోగుల సర్కిల్ కార్యదర్శి శ్రీటి. జయంత్‌ను సస్పెండ్ చేయడం, ఉదాహరణగా చెప్పారు.

రాష్ట్రం మొత్తం మీద రెండువేల అరవందల మంది ఉద్యోగులను సస్పెండ్ చేసినట్టు ఆయన చెప్పారు.

అధికార ప్రతినిధి వివరణ

అయితే, హైదరాబాద్, గుంటూరు, విజయవాడలోని ఆర్.ఎమ్.ఎస్ సర్వీసులలో పనికొంత అంతరాయం కలిగిందని, పోస్టల్ సర్వీసులలో పని మామూలుగా జరిగినదని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు. శిక్షణ పొందుతున్న 45 మంది సర్వీసులో చేర్చుకోబడ్డారని, అవసరమైతే, రిటైరు అయిన వారిని, హోంగార్డులను ఉపయోగిస్తామని కూడా ఆ ప్రతినిధి తెలియజేశారు.

రాష్ట్రంలోని కార్మిక సంఘాలన్నింటి సమావేశం వచ్చేనెల మొదట్లో జరపడానికి నిర్ణయించినట్టు శ్రీ సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు. సూతన కార్యక్రమాన్ని రూపొందించడానికి ఆ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఆ సమావేశానికి ఎన్. జి. ఓ. లను, బ్యాంకు ఉద్యోగులను, ఇన్సూరెన్స్ ఉద్యోగులను, అన్ని కేంద్ర కార్మికసంఘాలను ఆహ్వానించారు.

ఉద్యోగికి స్పృహ తప్పిన వైనం

పై అధికారి పెట్టిన నిర్బంధం మూలంగా ఆర్. ఎం. ఎస్. కార్యాలయంలోని ఉద్యోగి ఒకరు స్పృహ తప్పి పడిపోయినట్టు ఆరోపించబడింది. ఈ విషయాన్ని సంయుక్త కార్యాచరణ సంఘం నాయకుడు శ్రీ సత్యనారాయణరెడ్డి తెలియజేశారు.

(మిగతా 4 వ పేజీలో)

వర్ధమాన దేశాలకు ఉదారంగా సహాయం

ప్రస్తుత పద్ధతి మారకపోతే క్లిష్టస్థితి తప్పదని ప్రపంచం బ్యాంకి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—

వర్ధమాన దేశాలకు ఇప్పటి సగటు షరతుల ప్రకారం పెట్టబడిన సమకూర్చడం కొనసాగిన పక్షంలో ఋణాలను తీర్చడం కష్టసాధ్యమై పెక్కు ఇబ్బందులకు లోనుకావలసి రాగలదని ప్రపంచంబ్యాంకి హెచ్చరించింది.

అట్టి పరిస్థితి సహాయక దేశాలకు కూడా కొత్త సమస్యలను తెచ్చిపెట్టగలదని బ్యాంకి వివరించింది.

ప్రపంచం బ్యాంకి, దాని అనుబంధ సంస్థ అంతర్జాతీయ అభివృద్ధి సంఘం 1968 వార్షిక వివేదికలో ఈ విషయాలు వెల్లడైనాయి.

పెక్కు వర్ధమాన దేశాలు ఎగుమతుల ద్వారా తమకు లభించే ఆదాయంలో అధిక భాగాన్ని అప్పులు తీర్చడానికి వినియోగించవలసి రాగలదని బ్యాంకి విశదం చేసింది.

ద్వైపాక్షికపు ఒప్పందాల ప్రకారం నిర్ణీతమైన ప్రాజెక్టులను నిర్మించడానికో, ప్రత్యేకమైన వస్తువులను కొనుగోలు చేయడానికో సహాయాన్ని అందజేయడం కొనసాగి, నిర్నిబంధమైన విదేశ మారకద్రవ్య రూపంలో ఋణాలను చెల్లించవలసి వచ్చిన పక్షంలో మరింత క్లిష్ట స్థితిని ఎదుర్కొనవలసి రాగలదని బ్యాంకి పేర్కొన్నది.

వర్ధమాన దేశాలకు నిరంతరం ఆర్థిక సహాయాన్ని అందించడానికి ధనిక వర్గాల మినహాయింపులో హెచ్చుగా విధులను కేటాయించాలని సహాయక దేశాలకు బ్యాంకి సూచించింది.

అభివృద్ధి సహాయ సంఘం అందవలసిన ఉపహారిస్తూ, 1965 నాటి షరతుల ప్రకారం వర్ధమాన దేశాలకు స్థిరంగా పెట్టబడిన సమకూర్చవలెనంటే, సహాయక దేశాలు తమ విధులను 1965 లో 57,500 లక్షల డాలర్ల నుంచి 1975 లో 78,200 లక్షల డాలర్లకు, 1985 లో 101,800 లక్షల డాలర్లకు హెచ్చించవలసి వుంటుందని బ్యాంకి తెలియజేసింది.

ప్రస్తుత ఋణవిందనలను మరింత కఠినం చేసిన పక్షంలో వర్ధమాన దేశాలకు నిరంతరం సహాయాన్ని సమకూర్చడానికి విధులను అధికతరం చేయవలసిరాగలదని కూడా బ్యాంకి సూచించింది.

నిరవధి సహాయ మొత్తాలను విశేషంగా పెంచవలసివచ్చిన పక్షంలో బడ్జెట్టు కేటాయింపులను సహాయ పరిమితుల స్థాయికి హెచ్చించడంలో మరిన్ని చిక్కులను ఎదుర్కొనవలసి రాగలదని బ్యాంకి అభిప్రాయపడింది.

ప్రస్తుత పరిస్థితులలో సహాయ పుమొత్తాలను పెంచడం సాధ్యమవడం సందేహాస్పదమని బ్యాంకి పేర్కొన్నది.

విజయవాడలో బైఠాయింపు సమ్మె

తంతి-తపాలా ఉద్యోగులచే

విజయవాడ, సెప్టెంబరు 25—నేడిక్కడ తంతి-తపాలా ఉద్యోగులు ఉదయం 11 నుంచి ఒంటిగంట వరకు బైఠాయింపు సమ్మె జరిపారు.

ఈ సమ్మె కాలంలో ప్రధాన కార్యాలయం కౌంటర్ వద్ద జనం బారులు తీరివున్నారు.

పోలీసుల పగసాధింపు చర్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని పెక్కుమంది ఉద్యోగులు నిరసించారు.

ఈ సమ్మెవలన ట్రంక్ కిరిఫోన్ సర్వీసు బాగా దెబ్బతిన్నది.

ఇజ్రాయెల్‌కు రష్యా తీవ్ర హెచ్చరిక

ఈజిప్టు, జోర్డాన్, సిరియాలపై కవ్వింపు చర్యలు ప్రమాదకరమని మాస్కో స్పష్టీకరణ

మాస్కో, సెప్టెంబర్ 25—

ఈజిప్ట్, సిరియా, జోర్డాన్‌లపై "ప్రమాదకరమైన రెచ్చగొట్టే చర్యలను" కొనసాగించడంపట్ల ఇజ్రాయెల్‌కు నేడు రష్యా తీవ్ర హెచ్చరిక చేసింది.

సోవియెట్ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో ఈ హెచ్చరిక చేసింది.

ఈజిప్ట్, జోర్డాన్, సిరియాలపై రెచ్చగొట్టే ప్రమాదకర పరిణామాలకు ఇజ్రాయెల్ భాధ్యత వహించవలసి వుంటుందని ఆ ప్రకటనలో రష్యా హెచ్చరించింది.

చంద్రమండలానికి "జాండ్-5" ద్వారా నిర్మించిన మార్గం

సురక్షితంగా ప్రయాణాలు చేయవచ్చునని రష్యన్‌ల విశ్వాసం

మాస్కో, సెప్టెంబర్ 25— చంద్రమండలం నొక "జాండ్-5" హిందూ మహాసముద్రంలోని నిర్ణీతమైన స్వల్ప పరిధి మధ్యభాగంలో దిగినట్టు కనిపిస్తున్నదని, దాని అవరోహణ వేగాన్ని పరిమితం చేయడమే అందుకు కారణమని "రెడ్‌స్టార్" పత్రికా విలేకరి లెఫ్టినెంట్ కర్నల్ మెలిన్‌కోవ్ తెలియజేశారు.

ఇట్టి రోదసీ ప్రయోగాన్ని జయప్రదం చేయవలెనంటె అపారమైన గణితాన్ని నిర్వహించవలసి వుంటుందని, ఒక ఎలెక్ట్రానిక్ గణిత కేంద్రంలో నియమితులైన విస్తారులు ఇట్టి బృహత్తర కృషిని చేయగలిగారని, ఒక బ్రహ్మాండమైన కంప్యూటర్ తనకు ఎప్పటికప్పుడు ధారావాహికగా అందిన సమాచారాన్ని ఉపయోగించి, నిర్విరామంగా పనిచేస్తూ సెకనుకు కొన్ని లక్షల లెక్కలను పరిష్కరించి వేయగల్గిందని లెఫ్టినెంట్ కర్నల్ మెలిన్‌కోవ్ వివరించారు.

"జాండ్-5" రోదసీ నౌక క్రిందకు దిగే సమయంలో చాల ఇరుకైన మార్గం గుండా-అంటే సుమారు పది కిలోమీటర్ల లోతులో ప్రయాణం చేయవలసివుంటుందని, ఇదే ఈ ప్రయోగంలో క్లిష్టతరమైన విషయమని ఆయన అన్నారు.

ఆ నౌక ఏ కొంచెమైనా దారితప్పి ప్రయాణించినపక్షంలో అది అసాధారణమైన ఒత్తిడులకులోనై, విధ్వంసం కావడమో, రోదసిలోకి ఎగిసిపోవడమో జరగగలదని ఆయన తెలిపారు.

"జాండ్-5" రోదసీ నౌకను విజయవంతంగా భూమి మీద దించడంతో చంద్రమండలం మార్గాన్ని నిర్మించే మహత్తర కృషిలో నిమగ్నులైవున్న నిపుణులు ద్విగుణిత విశ్వాసపూరితులైనారని ఈ విలేకరి తెలియజేశారు.

ఈవిజయం సిద్ధించగానే "జాండ్.5" రోదసీనౌక త్రోక్కిన మార్గంగుండా సురక్షితంగా, సాహసోపేతంగా యాత్రలు సాగించవచ్చునన్న అభిప్రాయాన్ని ఒక శాస్త్రజ్ఞుడు వ్యక్తంచేశారు.

విరువమాన నేవ లొనర్చిన ఇంజనీర్లు క్రీడాకార్లు పిలిం నటులు. సంఘ సేవకులు ఎన్నెండు దసరా అవార్డులను సెప్టెంబర్ 24 వ తేదీన పైనూరు ప్రభుత్వం ప్రకటించినట్టు బెంగుళూరు వార్త.

దక్షిణ కేంద్ర రైల్వేలో సమ్మె

వందమంది మాత్రం పాల్గొన్న వైనం

హైదరాబాద్, సెప్టెంబరు 25—

ఈ నెల 19 వ తేదీన జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల లాంఛన సమ్మెలో దక్షిణ కేంద్ర రైల్వేలో వందమంది పనివారలు సమ్మెలో పాల్గొన్నట్టు తాజా అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఇందులో పదిహేడు మందిని సస్పెండ్ చేశారు. ముగ్గురు తాత్కాలిక ఉద్యోగుల సర్వీసులను రద్దుచేశారు.

"విద్రోహచర్యలను కేంద్రం అనుమతించబోదు"

కేరళకు సెంట్రల్ పోలీసుల తరలింపు సమర్థనీయమేనని శ్రీ గోవిందమీనన్ ప్రకటన

త్రివేండ్రం, సెప్టెంబర్ 25—

ఏ రాష్ట్రంలో కూడా హింసాకాండ జరగడానికి కేంద్రప్రభుత్వం అనుమతించబోదని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి గోవిందమీనన్ నేడిక్కడ స్పష్టంచేశారు

కేరళ రాష్ట్రానికి సెంట్రల్ రిజర్వు పోలీసు దళాన్ని తరలించడంవల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి పత్రికలవారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర వ్యవహారాలలో కేంద్రానికి సంబంధించిన అన్ని అంశాలపై తగు చర్యలు తైకొనే అధికారం కేంద్ర ప్రభుత్వానికి వున్నదని శ్రీ గోవిందమీనన్ వివరించారు.

త్రివేండ్రం ప్రెస్‌క్లబ్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ గోవిందమీనన్ పై విధంగా అన్నారు.

కేరళను సందర్శించాలని చాలాకాలం క్రితమే నిర్ణయించడం జరిగింది. 18,19 తేదీలలో సస్పెండ్ వల్ల రాష్ట్రంలో ఉత్పన్నమయ్యే పరిస్థితిని పరిశీలించడానికి ఆ అవకాశాన్ని కన్నుడు తాను వినియోగించుకొన్నానని శ్రీ గోవిందమీనన్ చెప్పారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడానికి సుముఖంగా లేనట్టు కేరళ ప్రభుత్వం ఋజువు చేసుకున్నదని, అందువల్ల కేరళ ప్రభుత్వంపై వెంటనే తగుచర్యలు తైకొనడం అవసరమని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. బి. బవా నేడిక్కడ పేర్కొన్నారు.

కేరళ ఒక స్వతంత్రమైన సార్వభౌమాధికారంగల రాష్ట్రమన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ కొనాలని వ్యక్తం చేస్తున్నారని నేడొక ప్రకటనలో శ్రీ బవా ఆరోపించారు.

ముఖ్యమంత్రి, ఇతర రాష్ట్ర మంత్రులు చర్యలు, ప్రకటనలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా, రాష్ట్రంలో న్యాయ పరిపాలనకే సవాలుగా వున్నవని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు విమర్శించారు.

శ్రీ కె. కృష్ణారావు

సమితి జనరల్ అసెంబ్లీ అరవ కమిటీ అధ్యక్షుడుగా ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— ఇండియా విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. కృష్ణారావు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ న్యాయ వ్యవహారాల సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

న్యూయార్క్‌లో నిన్న ఏర్పాటైన కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

న్యాయ వ్యవహారాల సంఘం సమితి కమిటీలలో అరవది. దీనికి అధ్యక్షుడుగా భారతీయుడు ఎన్నిక కావడం ఇదే ప్రథమం.

డాక్టర్ రావు అరవ కమిటీ అధ్యక్షుడుగా జనరల్ అసెంబ్లీ జనరల్ కమిటీ సభ్యుడుగా కూడా వ్యవహరిస్తారు.

దొంగ నోట్ల తయారీ ముఠా అరెస్టు

మద్రాసు, సెప్టెంబర్ 25— నేర పరిశోధక శాఖ పోలీసులు దొంగ రూపాయి కాగితాలను తయారుచేసే ముఠాను కనుగొని 17 మందిని అరెస్టు చేశారు.

పది రూపాయిల కాగితాల 37 కట్టలను పట్టాభిరాం చెందిన శివ సుబ్రహ్మణ్యం లేవర్ అనే వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.

లేవర్‌ను ప్రశ్నించినవివరాలు అయిదుగురిని అరెస్టులు చేయడం జరిగింది. ఈ అరెస్టులన్నీ తిరునల్వేలి జిల్లాలోని చెరన్మదేవిలో జరిగినాయి.

ముద్రణా పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ దొంగనోట్లను ప్రచారంలోకి తీసుకువస్తున్న సందర్భంలో మద్రాసు, కేరళ రాష్ట్రాలలో పదకొండు మందిని అరెస్టు చేశారు.

కలకత్తాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కలకత్తా, సెప్టెంబర్ 25— డల్‌హౌసీ స్క్వేర్‌తో సహా కలకత్తాలోని అనేక ప్రాంతాలలో నిన్న మధ్యాహ్నం రెండు గంటల నేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. "విద్రోహ చర్యగా" దీనిని అధికార రీత్యా ప్రకటించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు గత అరు రోజులుగా సమ్మె చేస్తున్న దృష్ట్యా మిడ్నాపూర్, బరాసత్-బిర్‌భూమ్‌లలోని అనేక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది.

మద్రాసులో ఫ్లూ వ్యాధి

ఐదున్నర లక్షల మందికి సోకినదు అంచనా

మద్రాసు, సెప్టెంబరు 25—ప్రస్తుత నెలారంభంలో ప్రారంభమయిన ఫ్లూ వ్యాధికి అయిదున్నర లక్షలమంది గురైనారు.

ఈ వ్యాధి తగ్గుముఖం పట్టవచ్చునని మద్రాసు ఆరోగ్యశాఖ మంత్రి అళాభావం వ్యక్తపరచారు.

1968 సెప్టెంబర్ 26 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ చవితి
తిథి: ఉ॥ 7.06 నక్షత్రము: రా॥ 4.30
విశాఖ: పా॥ 4.36
వర్జ్యం: రా॥ 8.18 నుంచి 9.47 వరకు

1968 సెప్టెంబర్ 27 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ షష్ఠి
షష్ఠి: రా॥ 2.00 అనూరాధ: సా॥ 2.48
వర్జ్యం: రా॥ 8.01 నుంచి 10.30 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

దక్షిణ అమెరికాలో ప్రధాని పర్యటన

ఆఫ్రికాను చీకటి ఖండమని ఒకప్పుడు వ్యవహరించేవారు గాని, దక్షిణ అమెరికా కూడా ఒక విధంగా చీకటి ఖండమే. ఇప్పటికీ ఆ ఖండంలోని అనేక దేశాలలో అనేక ప్రాంతాలు మానవునికి దుర్గమాలైనవే.

ఇండియాకు సంబంధించినంతవరకు దక్షిణ అమెరికాను అజ్ఞాత ఖండమని కూడా పేర్కొనవచ్చు ఏ భారత ప్రభుత్వాధినేత ఇంతవరకు ఆ ఖండంలోనికి అడుగు పెట్టలేదు తొలిసారిగా మొన్న ఒక భారత ప్రధాని—శ్రీమతి ఇందిరా గాంధి - ఆ ఖండంలో పాదం మోపారు. ఆమె తొమ్మిది దక్షిణ అమెరికన్ దేశాలలో పర్యటిస్తున్నారు.

ఐక్యరాజ్యసమితి సమావేశాలలోనో, "అంక్టాడ్" వంటి ఇతర అంతర్జాతీయ సమావేశాలలోనో తప్ప భారత, దక్షిణ అమెరికన్ దేశాల మధ్య పెద్దగా పరిచయాలు లేవు. ఆ దేశాలతో మనకున్న రాజకీయ, వాణిజ్య సంబంధాలు తక్కువ. ఈ కాలంలో ఏ దేశం తనకు తానుగా ఒంటరిగా, ఒంటెత్తుగా వ్యవహరించలేదు కాగా, దక్షిణ అమెరికావంటి పెద్ద భూ భాగాన్ని విస్మరించడం ఒక లోపం క్రిందికే లెక్కకు వస్తుంది. ఆ ఖండంలోని దేశాలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొనడం, రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా సహకరించుకొనడానికి మార్గాలను అన్వేషించడం ఎంతైనా అవసరం ఈ అవసరాన్ని ప్రధాని ఇందిరా గాంధి ప్రస్తుత పర్యటన తీర్చగలదని ఆశించవచ్చు

కెనడా, యునైటెడ్ స్టేట్స్‌లను మినహాయిస్తే పశ్చిమార్ధగోళంలోని ఇంచుమించు మిగతా భాగమంతా లాటిన్ అమెరికాగా వ్యవహరింపబడుతున్నది. కొలంబస్ 1492లో భారత దేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనడానికి పశ్చిమంగా బయలుదేరి అమెరికాను కనుగొన్నాడు దాన్ని ఇండియాగా అతడు భ్రమించడంచేత అక్కడి ఆదిమవాసులకు ఇండియన్‌లనే పేరుకూడా వారుకలోకి వచ్చింది.

ఆ తర్వాత స్పెయిన్, పోర్చుగల్ దేశాలు మొత్తం లాటిన్ అమెరికాను పంచుకున్నాయి. 1521లో మెక్సికోతో ప్రారంభమైన వలస పరిపాలన మూడువందల ఏళ్ళపాటు-1821 వరకు-కొనసాగింది. అది నిజంగా లాటిన్ అమెరికాకు అంధయుగమే

1821 తర్వాత వరసగా దక్షిణ అమెరికన్ దేశాలన్నిటా విప్లవ పరంపర ప్రారంభమైంది. బహుశా ఫ్రెంచి, అమెరికన్ విప్లవాల ప్రభావం ఇందుకు ప్రోద్బలమై వుండవచ్చు ఏమైనా 1825 నాటికి క్యూబా, పనామాలను మినహాయిస్తే, మిగిలిన ఖండమంతా స్పానిష్, పోర్చుగీస్ పాలన నుంచి విముక్తమైందని చెప్పవచ్చు సుక్రే, శాన్‌మార్టిన్, ఓ హిగ్గిన్స్,బొలివార్ మొదలైన విప్లవ నాయకులు లాటిన్ అమెరికాను స్వతంత్రం చేశారు. ఆ తర్వాత లాటిన్ అమెరికా చాలా పురోభివృద్ధి చెందినమాట నిజమే. కాని, ఉత్తరాన యునైటెడ్ స్టేట్స్, కెనడాలతో పోల్చితే దాని అభివృద్ధి లెక్కలోనికి రాదు. పెక్కు ఆసియన్ దేశాలకంటె కూడా ఆ ఖండం వెనుకబడి వున్నది ప్రజల జీవన ప్రమాణం తక్కువ, ఆర్థికాభివృద్ధి అత్యల్పం యూరప్‌లోకెల్లా వెనుకబడిన దేశాలు పోర్చుగల్, స్పెయిన్‌లు. వాటి పరిపాలనను మూడుశతాబ్దాలపాటు అనుభవించిన లాటిన్ అమెరికా వాటి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నదేమో అనిపిస్తుంది.

అయితే, లాటిన్ అమెరికా మరొక విషయంలో యునైటెడ్ స్టేట్స్ కంటె పురోగామి అని చెప్పాలి యునైటెడ్ స్టేట్స్‌లో వున్న జాతి వివక్షత లాటిన్ అమెరికన్ దేశాలలో లేదు. ఏ కొద్దిగానైనా వుంటే అది యునైటెడ్ స్టేట్స్ నుంచి నేర్చుకున్నదేనేమో తప్పనిసరిగా లేదు ముఖ్యంగా ప్రధాని ఇందిర ప్రథమంగా సందర్శించిన బ్రెజిల్‌ను విభిన్న జాతుల సమ్మేళనం (మెల్టింగ్ పాట్ ఆఫ్ రేసెస్)గా వర్ణిస్తారు పోర్చుగీసు వారు స్థానిక ఆదిమవాసులైన ఇండియన్‌లతోను, తోటలలో కూలిపనికోసం దిగుమతిచేసిన నీగ్రోలతోను వివాహ సంబంధాలు పెట్టుకున్నారు దీనివల్ల బ్రెజిలియన్లు మిశ్రమ జాతీయు లయ్యారు ఈ విషయాన్ని వారు సగర్వంగా చెప్పుకుంటారు.

ఈ విధంగా లాటిన్ అమెరికాలో వివిధ జాతులు కలసిపోవడం దాని వెనుకబడినతనానికొక కారణంగా కొందరు పేర్కొంటారు గాని అందుకు అనేక ఇతర కారణా లున్నాయి ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్‌వలె లాటిన్ అమెరికన్ దేశాలు ప్రజాస్వామ్యానికెన్నడు నోచుకోలేదు మొదట స్పానిష్, పోర్చుగీసు వలస పరిపాలన; ఆ తర్వాత నియంతల పరిపాలన. అతి తరచుగా లాటిన్ అమెరికాలో విప్లవాలు జరుగుతూ వుంటాయి ఒక నియంత పోతే మరొకడు రావడం అక్కడ పరిపాటి.

లాటిన్ అమెరికన్ దేశాలు ముడి పదార్థాలను ఎగుమతిచేసి మనుగడ సాగిస్తున్నాయి. ఒక్కొక్కదేశం ఒక్కొక్క వస్తువును ఉత్పత్తి చేసి ఎగుమతి చేస్తుంది బ్రెజిల్ కాఫీకి, ఈక్వడార్ కోకోకు, బొలీవియా టిన్‌కు, వెనిజులా పెట్రోలుకు, క్యూబా చక్కెరకు, చిలీ రాగికి—ఇలా ఒక్కొక్కటి ఒక్కొక్కదానికి ప్రసిద్ధి. యూరప్, యునైటెడ్ స్టేట్స్‌తోనే వాటి వాణిజ్యమంతా లాటిన్ అమెరికా ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ కూడా హెచ్చుగా యునైటెడ్ స్టేట్స్‌పైనే ఆధారపడి వున్నాయి మన్రో సిద్ధాంతం తర్వాత ఆ ఖండమంతా అమెరికన్ ప్రభావ పరిధిలోనికి పోవడం వల్ల కూడా దాని పరిస్థితి మహావృక్షంక్రింద చిన్న మొక్క చందమైంది.

ఏమైనా, ఆసియన్, ఆఫ్రికన్ దేశాలవలె వెనుకబడిన ప్రాంతమైన లాటిన్ అమెరికాతో మనం ఇకనైనా సాన్నిహిత్యం పెంచుకొనడం, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను దృఢం చేసుకొనడం అవసరం శ్రీమతి ఇందిరా గాంధి మొన్న బ్రెజిల్‌లో మాట్లాడుతూ ఇండియాతో ఆ దేశానికున్న పురాతన సంబంధాలను ప్రస్తావించారు ఆ సంబంధాలు కొలంబస్ నాటికంటె ప్రాచీనమైనవి అమెరికాను ఇండియాగా భ్రమించడంవల్ల అక్కడివారికి ఇండియన్‌లని పేరు వచ్చినా, నిజానికి భారతీయ నాగరికతా ప్రభావం అమెరికాలో ఒకప్పుడు వుండేదని కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు యూరప్‌లో మధ్యయుగాలలో ప్రత్యక్షమైన జిప్సీలు ఇండియా నుంచి దేశద్రిమ్మరులుగా వెళ్ళినవారి సంతతివారేనని ఇప్పుడు చరిత్రకారులు విశ్వసిస్తున్నారు అదే విధంగా అతి ప్రాచీన కాలంలో భారతీయులు అమెరికా ఖండానికి వెళ్ళివుండవచ్చునని, అక్కడి మయా, ఐంకా మొదలైన నాగరికతలపై భారతీయ ప్రభావం కలదని కొందరి విశ్వాసం కొన్ని పోలికలనుబట్టి ఈ విశ్వాసానికి ఆధారం ఏర్పడింది ఈ విషయాన్ని భిక్కు చమన్‌లాల్ "హిందూ అమెరికా" గ్రంథంలో వివరించారు. నిజంగానే ఏ బేరింగ్ జలసంధిద్వారానో ప్రాచీన భారతీయులు అమెరికాలో ప్రవేశించివుండవచ్చు

ఈ విషయాన్ని చరిత్రకారుల పరిశోధనలకు వదలివేసినా, ఈనాటి లాటిన్ అమెరికా దేశాలతో సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకొనడం ఉభయత్రా శ్రేయస్కరమైన దనడంలో సందేహం లేదు మొన్న రియో డి జనీరోలో శ్రీమతి ఇందిరాగాంధి బ్రెజిల్‌తో సాంస్కృతికపు ఒప్పందంపై సంతకం చేశారు. ప్రతినిధివర్గాలను, ప్రొఫెసర్లను, వాణిజ్యాది వస్తు ప్రదర్శనలను, చలనచిత్రాలను, రేడియో, టెలివిజన్ కార్యక్రమాలను ఒకదేశం నుంచి రెండవ దేశానికి పంపించుకొనడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తున్నది ఇదే విధమైన ఒప్పందాలను, వీలైతే వాణిజ్యపు ఒప్పందాలను ఇతర లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా మనం కుదుర్చుకుంటే ఇప్పటివరకు మనకు అజ్ఞాత ఖండంగా వున్న ఆ ప్రాంతం మనకు పరిచిత ఖండం కాగలదు. ఈ దృష్టితో భారత ప్రధాని ప్రస్తుత యాత్రను ఒక "డిస్కవరీ"గా వర్ణించవచ్చు.

మన విద్యావ్యవస్థలో ఇంగ్లీషు భాష స్థానం

(నిన్నటి సంచిక తరువాయి)

ప్రశ్న: మరి. మన దేశంలో రాజకీయవేత్తలు యువకులకు ఆదర్శప్రాయమైన రీతిగా ప్రవర్తించలేక పోతున్నారు కాబట్టి, ఈ విషచక్రం నుంచి బయటపడడం ఎలా?

జవాబు: పరిస్థితులు నిస్సందేహంగా అధ్వాన్నంగా వున్నాయి అయితే, పూర్తిగా అడుగుజారిపోలేదు. మన జనాభా విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, మన తలసరి ఆదాయం కూడా పెరుగుతూనేవున్నది. పోతే, కిందటి ఎన్నికలగుణపాఠం వున్నది. మన మధ్య తరగతిలోని మేధావులు రాజకీయ వేత్తలకు మరపురాని గుణపాఠం నేర్పారు.

మనజాతి బాగుపడగలందనడానికి కనిపించే లక్షణాలు:

ప్ర: పట్టణాలలోని బూర్జువా వర్గంవారు తప్పు చేస్తున్న నాయకత్వాన్ని సరైన మార్గంలో పెట్టగలిగిన స్థితిలో వున్నారు. ఉత్సాహం, చొరవ, దేశభక్తి వున్న యువకుడు నాయకత్వానికి ఇంకా ముందుకు రావలసి వుంది. ఆ యా రాజకీయ పార్టీలలోని నాయకుల ఖాతాలను ఎదుర్కొనగల స్థితిలో యువకులు వున్నారు.

ప్రశ్న: భాష, కులం, మతం, ప్రాంతాల ప్రాతిపదికగా యువజనోద్యమాలు ఇప్పుడు సులభంగా చీలిపోగలవు. స్వాతంత్ర్యానికి పూర్వపు రోజులలో ఇలా వుండేదికాదు. భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణం తప్పిదమని మీరు అనుకుంటున్నారా?

జవాబు: లేదు. అది తప్పిదమని నేను అనుకోవడంలేదు. ఎందువల్లనంటే, ఒక రాష్ట్ర పరిపాలన ఆ ప్రాంత భాషలోనే జరగాలని నా నమ్మకం. భాషకు సంబంధించిన కృత్రిమమైన విభేదాలు వున్నప్పటికీ, వివిధ రాష్ట్రాల ప్రజలు సామరస్యంతో జీవించడం అలవరచుకోవాలి.

సాధారణంగా యువజనోద్యమాలు కుల, ప్రాంతీయ తత్వాలపై చీలిపోవు. కాని, అవి ఇప్పుడు భాష, ప్రాంతీయ తత్వాలపై చీలిపోవడం మనం చూస్తున్నాము. అయితే, ఇదంతా రాజకీయాలే వృత్తిగా పెట్టుకున్న పెద్దమనుషులు చేస్తున్నవని. తమ సంకుచిత రాజకీయ లక్ష్యాలకోసం వారు ఇదంతా చేస్తున్నారు, కుల తత్వానికి వ్యతిరేకంగా యువజనోద్యమం అంత తీవ్రంగా లేకపోయినప్పటికీ, పట్టణాలలోని విద్యార్థి ఈ తత్వాలకు అంత సులభంగా లొంగరు. గ్రామీణ ప్రాంతాలలో కులతత్వం బాగా వున్నది. ఇక్కడ రాజకీయ వేత్తలు కేవలం కుల తత్వంపైనే ఆధారపడుతున్నారు.

ఆర్. ఎస్. ఎస్. ప్రమాదం

ప్రశ్న: ఆర్. ఎస్. ఎస్. అభివృద్ధి కావడం భారతీయ యువజనోద్యమానికి అత్యంత ప్రమాదకరమని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. మన యువకులు హిందూ మత తత్వానికి లొంగుతున్నారని మీరు భావిస్తున్నారా?

జవాబు: భారతీయ యువకుల మౌలిక దృక్పథం మతతత్వానికి అతీతమైనది. ఇప్పటి నిరాశానిస్పృహలే కొనసాగితే, చివరకు మన యువకులు కమ్యూనిస్టు సిద్ధాంతాలవైపు మొగ్గవచ్చు.

ప్రశ్న: ప్రాన్సువంటి దేశాలలో అప్పుడప్పుడు జరిగే సంఘటనలు ఉత్తేజం కలిగిస్తుండగా, మన విద్యార్థులు రాజకీయాలకు పూర్తిగా దూరంగా వుండడం సాధ్యమేనా?

డాక్టర్
సి.డి. దేశ్‌ముఖ్

జవాబు: భారత దేశానికి రాజకీయాలు జీవనాడి వంటివి. అందువల్ల, మన విద్యార్థులు కొన్ని అదర్శాలను అలవరచుకోవడం అవసరం. అహింసాయుత ఉద్యమాలలో విద్యార్థులు పాల్గొనడంలో చెడు ఏమీలేదు. చట్టబద్ధమైన ఆందోళనలో వారు పాల్గొనవచ్చు. ఎన్నికలలో కూడా తమ యిష్టవచ్చిన వ్యక్తుల తరపున వారు ప్రచారం చేయవచ్చు. అయితే, అందువల్ల వారి విద్యాభ్యాసానికి భంగంకలగరాదు. ఒకే సమయంలో ఇద్దరికి వాడుద్యాయం చేయలేరు. తమ చదువు కోసం ఎంతో ధనాన్ని వ్యయం చేస్తున్న తల్లిదండ్రులపట్ల వారికి బాధ్యత వున్నది, వాడముందుగా చదువును పూర్తి చేయాలి.

మతధర్మ ప్రచారం

ప్రశ్న: మన విద్యావ్యవస్థలో నైతిక, లేదా మతధర్మ బోధకు గౌరవ స్థానం వున్నదని మీరు భావిస్తున్నారా

జవాబు: ఔను: ఉన్నత విద్యాదశలో అలాంటి విద్య బోధవల్ల మన యువకులకు నైతిక విలువలు తెలుస్తాయి.

ప్రశ్న: విద్య కేవలం కేంద్రప్రభుత్వాధికారంలోనే వుండాలని మీరు భావిస్తారా?

జవాబు: లేదు. అది అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినదిగా వుండాలి. ఈ విషయంలో నేను శ్రీ చాగ్లాతో ఏకీభవిస్తాను.

ప్రశ్న: మన విద్యా విధానం లక్ష్యం ఏమై వుండాలి?

జవాబు: ముందు దుబారా జరుగరాదు. రెండవది—అది ఉన్నత ప్రమాణబద్ధంగా వుండాలి. అవసరమైతే ఉపాధ్యాయులకు అదనంగానైనా సొమ్ము చెల్లించాలి. దేశమంతటా కుక్క గొడుగులవలె కాలేజీలు తలయెత్తకుండా ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు చూడాలి.

భాషా సమస్య

ప్రశ్న: మన భాషా సమస్యకు మీరు చూపించే పరిష్కార మార్గమేమిటి? మాతృ భాషకు, హిందీకి, ఇంగ్లీషుకు మీరిచ్చే స్థానమేమిటి? ఇంగ్లీషు ఉన్నత విద్యా బోధనా భాషగా వుండాలని మీరు కోరుతున్నారా? లేక, అది లైబ్రరీ భాషగా మాత్రమే వుంటే చాలునని భావిస్తున్నారా?

జ: హిందీని ఈ పరిశే మనం అభివృద్ధి చేసి వుంటే, సమష్టి ప్రయోజనాలకు సమష్టి భాష మనకు అమరివుండేది, ప్రస్తుతం ఇంగ్లీషును నేర్చుకొనడంలో వున్న అసక్తి హిందీని నేర్చుకొనడంలో లేదు. ఇంగ్లీషును నేర్చుకొనడం మనకు మంచిదే. కాని, దాన్ని బోధనా భాష చేయవలసిన అవసరం లేదు. ఈ కృత్రిమ పరిస్థితి పోవాలి. ఇంగ్లీషును అందరిపై నిర్బంధంగా విధించడంవల్ల మనం చాలా కష్టపడుతున్నాము. మన యువకుల మధ్య విరోధాలు, విద్వేషాలకు దారితీస్తున్నది. మనం నాయకత్వానికి తయారు చేయదలచుకున్న వారికి, ప్రత్యేకమైన ఉద్యోగాలలోకి వెళ్ళదలచుకున్న వారికి మనం ఉత్తమమైన ఇంగ్లీషు బోధనా శాలాలను కల్పించవచ్చు. మన జనాభాలో కొద్దిపాటి శాతానికి ఇంగ్లీషు నేర్చుకొనడం. ఆ నేర్చుకునేది బాగా నేర్చుకొనడం అవసరం కావచ్చు. అయితే, దీన్ని రష్యన్, ఫ్రెంచి, జర్మనీ భాషల విషయంలో కూడా చెప్పవచ్చు.

హిందీ విషయంలో మనం తొందరపాటు చూపరాదు. దాన్ని నిర్బంధ పఠనీయంగా చేయడం తప్పేదమని నా వుద్దేశం. ఒకదశలో నేను త్రి భాషా సూత్రాన్ని బలపరిచాను. కాని, ఇప్పుడు ఎడ్యుకేషన్ కమిషన్ పథకమే సరైనదని తోస్తున్నది. పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయివరకు కూడా ప్రాంతీయ భాషలను బోధన భాషలుగా చేయడంలో హానిలేదని నా అభిప్రాయం. ఇంగ్లీషు భాషాధ్యయనం సాధారణంగా బాలికలకు కష్టమని నా వుద్దేశం.

మన ప్రజలలో అధిక సంఖ్యాకులకు ఇంగ్లీషు ఇతర విదేశీ భాషల వలెనే లైబ్రరీ భాషగా వుండవచ్చు. ప్రతి భారతీయునికి తప్పనిసరిగా ఇంగ్లీషు తెలిసి వుండాలని ఏమీ లేదు. మన పిల్లలు తమలో తాము ఇంగ్లీషులో మాట్లాడుకొనడం నాకు రుచించదు. వారు తమ మాతృ భాషలో ఆలోచించుకోవడం నేర్చుకోవాలి.

తిరుపతి రైలు ప్రయాణీకుల అవసరాలు

కేంద్ర రైల్వేమంత్రికి శాసనసభ్యుని విజ్ఞప్తి

తిరుపతి, సెప్టెంబర్ 25— ఇటీవల తిరుపతి నుంచి రేణిగుంటవరకు గల బ్రాడ్‌గేజ్ రైలు మార్గానికి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో రైల్వేమంత్రి శ్రీ పి. ఎం. పూనచా వచ్చినప్పుడు శాసనసభ్యులు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి విన తివ్రతంలో ఈ విధంగా పేర్కొన్నారు:

"ప్రస్తుతం ఈ మార్గంలో ఎక్స్‌ప్రెస్ బస్సు లేనందువలన, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ అంతకు ప్రయాణం చేయవలసివున్న ప్రధాన కేంద్రం కనుక గూడూరు, విజయవాడల మీదుగా తిరుపతి నుంచి హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ అవసరం.

"రేణిగుంట నుంచి కాకినాడ వరకు ప్రస్తుతంవున్న 73, 74 పాసింజర్ బళ్ళను తిరుపతినుంచి వాల్తేరు వరకు ఫాస్టు పాసింజర్ బళ్ళుగా మార్చి నడిపించాలి.

"తిరుపతినుంచి కాళహస్తి వరకుడీజల్ కారు నడుపనగును."

"తిరుపతి నుంచి రాయచూరు వరకు వేగంగాపోయే రైళ్ళేవి లేనందు వలన రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ఒకదాన్ని నడపడం సముచితం.

"మద్రాసు - బొంబాయి మెయిల్, ఎక్స్‌ప్రెస్ బళ్ళు రద్దీగా వుంటున్నందున తిరుపతి నుంచి బొంబాయికి నేరుగా తీసుకొనిపోగల మూడవ తరగతి రైలుపెట్టెను ఏర్పరచాలి.

"తిరుపతి నుంచి కాట్పాడి వరకు ప్రస్తుతం వున్న మీటర్‌గేజి మార్గాన్ని బ్రాడ్‌గేజిగా మార్చడం అత్యవసరం" అని శ్రీ ఈశ్వరరెడ్డి ఆ వినతి పత్రంలో పేర్కొంటూ ఆ అభ్యర్థనలను, సూచనలను సత్వరం అమలు పరచవలసిందిగా కోరారు.

ఆంధ్ర యూనివర్సిటీ:

సంస్కృతం పోస్టు గ్రాడ్యుయేట్ ఫలితాలు

వాల్తేర్, సెప్టెంబరు 25—ఈ దిగువ నంబర్లు గల అభ్యర్థులు సంస్కృతంలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమోకు అర్హులు అయినట్టు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ప్రకటించారు.

మొదటి తరగతి: 1795 95-ఎ 803 11 15 26 30 32 38 39 44 45 54 61 68

రెండవ తరగతి: 1797 1806-ఎ 13 34 40 50 55 58 64

మూడవ తరగతి: 1796 802 06 09 12 14 21 27 28 46 48 60 62 66

ఈ దిగువ నంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి:

1794 808 10 18 20 23 31 36 56

విజయవాడలో ఎస్. ఎస్. పి. కార్యకర్తలచే నిరశనవ్రతం

విజయవాడ, సెప్టెంబరు 25— కృష్ణా జిల్లా సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి డాక్టరు ఎం. నారాయణ నేతృత్వ ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా తెలియచేశారు:

"అఖిలభారత సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. జోషి చేస్తున్న నిరవధిక నిరశనవ్రతాన్ని బలపరుస్తూ, కేంద్ర ప్రభుత్వోద్యోగుల వట్టు కేంద్ర ప్రభుత్వం ప్రవర్తిస్తున్న వైఖరికి నిరశనగా 27 వ తేదీన 24 గంటల నిరసన వ్రతాన్ని విజయవాడలో స్థానిక సంయుక్త సోషలిస్టు పార్టి కార్యకర్తలు, రాష్ట్ర పార్టి కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి నాయకత్వాన జరుపుతారు. అవసరాన్నిబట్టి దశలవారీగా నిరశనవ్రతం చేస్తారు."

తంతి-తపాలా ఉద్యోగులకు శ్రీ వి. వామనదాస్ విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబర్ 25— అఖిల భారత తంతి-తపాలా ఉద్యోగుల సమాఖ్య సహాయక ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వామన్‌దాస్ ఇలా తెలియజేశారు.

"1947 పారిశ్రామిక వివాదాల చట్టంలోని 22, 23, 24 సూత్రాలు ననుసరించి పని మందగింపు రూపు ప్రకారమే పని. బైఠాయింపు సమ్మె వంటివి న్యాయ విరుద్ధమైనవి.

పై విషయం దృష్టాను, శ్రామికవర్గం తలసరి ఆదాయం దృష్యాను అఖిలభారత తంతి-తపాలా ఉద్యోగుల సమాఖ్య ఎటువంటి న్యాయవిరుద్ధమైన కలాపంలో పాల్గొనరాదని విశ్వసించింది

"కనుక సమాఖ్య సభ్యులనందరిని చట్టంలోని నియమాలకు వ్యతిరేకంగా ఏ కార్యక్రమాలలోను పాల్గొనవలదని కోరుతున్నాను.

శ్రీ గంటి భోగయ్య పంతులు

సోంపేట, సెప్టెంబరు 25— శ్రీ గంటి భోగయ్య పంతులు మొన్న ఇక్కడ మరణించారు.

ఆయన వయస్సు 71 సంవత్సరాలు.

ప్రఖ్యాత సంఘ సేవకులు. దివ్యజ్ఞాన సమాజ సభ్యులు.

ఎయిడెడ్ కాలేజీల నాన్ - టీచింగ్ సిబ్బంది సంఘం

ప్రభుత్వానికి సాధక బాధకాల వివరణ

అనకాపల్లి, సెప్టెంబర్ 25— ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కళాశాలల నాన్-టీచింగ్ సిబ్బంది సంఘ సమావేశం ఇటీవల ఇక్కడ కన్యాకుమారి దేవస్థానం సత్రంలో జరిగింది.

అన్ని అనుబంధ కళాశాలలోని నాన్ టీచింగ్ సిబ్బందికి కూడా పెన్షన్, ట్రెవుల్ బెనిఫిట్ పథకాన్ని కూడా అనువర్తింపజేయాలని ఈ సమావేశంలో కోరారు.

సర్వీసు, కరవు భత్యం, సెలవులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు సన్నిటిని ప్రభుత్వోద్యోగులతో సమంగా తమకు కూడా వర్తింపజేయాలని ఈ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

కళాశాల నిర్వహణలో ప్రతిష్ఠిత్యం ఎదురయ్యే పెక్కు ఇబ్బందుల నివారణలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఎరుకపరచడానికి సంఘం విశ్వాసించింది.

ప్రతి వందమంది విద్యార్థులకు ఒక గుమాస్తాను నియమించాలని, స్టోర్‌కీపర్లను గుమాస్తా స్థాయిలో పరిగణించాలని, పరీక్షలు ప్రారంభం కాబోయే ముందు హాల్ టికెట్లు ఇవ్వడానికి మూడు రోజులు పరిహారం ఇవ్వాలని ఈ సంఘం కోరింది.

మద్రాసు టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఉద్యోగుల ప్రదర్శనలు

మద్రాసు, సెప్టెంబర్ 25— సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులవల్ల ప్రభుత్వం గైకొంటున్న ప్రతీకార చర్యలకు నిరసనగా మద్రాసు నగరంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఉద్యోగులు వందమందికి పైగా విన్న గంటసేపు ప్రదర్శనలు జరిపారు.

చండీఘర్‌లో పోస్టల్ ఉద్యోగులలో "పని నెమ్మది ఉద్యమం"

న్యూఢిల్లి, సెప్టెంబర్ 25— చండీఘర్‌లోని తంతి, తపాలా ఉద్యోగులు "పని నెమ్మది" ఉద్యమాన్ని ఆరంభించినందువల్ల చండీఘర్ పోస్టాఫీసులలో పని చాలా మందకొడిగా జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ఉద్యోగులు ప్రభుత్వ వైఖరికి నిరసన సూచకంగా నల్ల బ్యాడ్జీలు ధరించారు.

ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో 731 ఉద్యోగులకు ఉద్వాసన

కట్నీలోని ఆర్డినెన్సు ఫ్యాక్టరీకి చెందిన 731 మంది శాశ్వతేతర ఉద్యోగులను పని నుంచి తొలగిస్తూ నోటీసులను జారీ చేశారు.

శ్రీ రామబ్రహ్మం ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 25— సమ్మె చేసే ఉద్యోగులను అణచివేసే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను ఆక్షేపిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం ఒక ప్రకటనను జారీచేశారు.

నెహ్రూ జంతుప్రదర్శనశాల అభివృద్ధికి ధనం

హైదరాబాదు, సెప్టెంబర్ 25— నెహ్రూ జంతు ప్రదర్శనశాల అభివృద్ధికోసం ప్రకృతి పరిరక్షణకోసం వన్యమృగ భద్రత కోసం రూ 90 లక్షలకు పైగా మొత్తాన్ని చతుర్థ పంచవర్ష ప్రణాళిక క్రింద ప్రత్యేకించి నున్నారని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

చేకు, ఎర్ర చందనం మొక్కలు నాటడానికై మరి రూ, 152 లక్షలు ఖర్చు చేస్తారు.

బోధన్ వద్ద బియ్యం అక్రమ రవాణా నిరోధం

నిజామాబాద్, సెప్టెంబరు 25— ఇటీవల బోధన్ రెవిన్యూ డివిజనల్ అసిస్టెంట్ బోధన్ పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరుతో కలిసి సాతాపూర్ మంచి మహారాష్ట్రి వరగణాలలోకి 70 బస్తాల బియ్యాన్ని కొనిపోతున్న లారీని చెక్‌పోస్టువద్ద వలవన్ని పట్టుకున్నారు.

చెక్ పోస్టు సిబ్బంది విధాయితీ వికంకించి జిల్లా కలెక్టరు ఇటువంటి దాడులనే వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేశారు.

సాతాపూర్ చెక్‌పోస్టుకు చెందిన డిప్యూటీ తహసీల్‌దార్లు శ్రీయుతులు కోవిందరావు,గంగాధర్ జోపీలను సస్పెండ్ చేశారు.

ప్రమాణాలను నెలకొల్పిన టీచర్లకు ప్రోత్సాహం

గుంటూరుజిల్లా గిల్డు ప్రెసిడెంట్ సూచన

తెనాలి రోటరీ. లయన్స్ క్లబ్బులవారిచే ఎనమండుగురు హైస్కూల్ హెడ్మాస్టర్లకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, సెప్టెంబరు 25—

"కృంగదీసే పరిస్థితులు వున్నప్పటికి, ఉన్నతమైన విద్యా ప్రమాణాలను నెలకొల్పి, గొప్ప ఫలితాలను సాధించే ఉపాధ్యాయులకు కనీసం రెండు అడ్వాన్స్ ఇంక్రిమెంట్లయినా ఇచ్చి ప్రోత్సహించాలి" అని మొన్న ఇక్కడ జరిగిన సభలో గుంటూరుజిల్లా టీచర్సుగిల్డు ప్రెసిడెంటు శ్రీ లక్కరాజు ముక్తేశ్వరరావు సూచించారు.

గత సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలో నూరుశాతం విద్యార్థులు ఉత్తీర్ణులైన ఫలితాలను సాధించిన ఈ తాలూకాలోని ఎనిమిది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను తెనాలిలో స్థానిక రోటరీ, లయన్స్ క్లబ్బులవారు ఘనంగా సన్మానించారు.

ప్రధానోపాధ్యాయులు సర్వశ్రీ జి. నారాయణరావు (దుగ్గిరాల), వి. సత్యనారాయణ (కొల్లూరు), బి. వెంకటేశ్వర్లు (మోపర్రు). కె. వెంకటేశ్వర్లు (పెదరాపూరు), వి. శివరామకృష్ణయ్య (గోవాడ), ఎ. వెంకటేశ్వర్లు (తూమాడి), డి. శివరామప్రసాద్ (దోనేపూడి), జి. సుబ్బరాజు (సంగం జాగర్లమూడి)లను శాలువలతో సత్కరించారు. వారి గౌరవార్థం శేనెటి విందు జరిగినది.

ఈ సందర్భంగా తాలూకా హయ్యర్ సెకండరీ స్కూలు హాలులో జరిగిన రోటరీ, లయన్స్ క్లబ్బుల సంయుక్త సమావేశానికి రోటరీ క్లబ్బు ప్రెసిడెంటు డాక్టరు బలిజేపల్లి పుల్లయ్య అధ్యక్షత వహించారు. రోటరీ కార్యదర్శి డాక్టరు టి. సమత్కృవయ్య, లయన్స్ ఉపాధ్యక్షులు శ్రీ ఏ. వి. సుబ్బారావు స్వాగతం పలికారు.

లయన్స్ క్లబ్బు కార్యదర్శి శ్రీ వై. వి. గోపాలరావు జండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ మాజీ అధ్యక్షులు శ్రీ కల్లూరి శ్రీకృష్

ఉద్యోగుల సమ్మెపట్ల కేంద్ర ప్రభుత్వం వైఖరి

చాలా కఠినంగా వున్నట్టు సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ విమర్శ

సిబ్బందిపై ప్రతీకార చర్యలు గైకొనడం ప్రమాదకరమని హెచ్చరిక

పాట్నా, సెప్టెంబరు 25—

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెపట్ల కేంద్రప్రభుత్వం వ్యవహరించిన తీరును సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ తీవ్రంగా విమర్శించారు.

సమ్మె చేసిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వం గైకొంటున్న ప్రతీకార చర్యల పట్ల కూడా ఆయన తీవ్ర విరసన తెలియజేశారు.

పోలీసుల అత్యాచారాలపై న్యాయ విచారణ జరిపించాలన్న ఉద్యోగుల కోర్కెను శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమర్థించారు. తమ విరాహార దీక్షను విరమించవలసిందిగా ఎన్. ఎస్. ఏ. నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. జోషికి ఆయన విజ్ఞప్తిచేశారు.

ఉద్యోగుల వైఖరి పట్ల సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విచారం వెలిబుచ్చారు. ఉద్యోగుల సమ్మె పట్ల కేంద్రం తీవ్రంగా వ్యవహరించినందువల్లనే సమ్మె అనివార్యమైనట్టు ఆయన పేర్కొన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విన్న సాయంత్రం పత్రికలవారికి ఒక ప్రకటన విడుదలచేస్తూ, శ్రీ ఎస్. ఎం. జోషి విరాశవదీక్షను కొనసాగిస్తున్నందువల్ల ఇంతవరకు మౌనంగావున్న తాముకూడా ప్రకటన చేయవలసి వచ్చినదని అన్నారు.

ఉద్యోగులకు, యాజమానులకు మధ్య సంయుక్త ఒడంబడికలు జరగాలని, ఆ ఒడంబడికలను ఉభయులు ఖచ్చితంగా పాటించాలని శ్రీ జయప్రకాష్ నారాయణ్ సూచించారు.

ఎక్కువ జీతం, తక్కువపని అనే విధానం ప్రస్తుతం ప్రబలుతున్నదని, మన జాతీయతకు తగ్గట్టుగా త్యాగాలకు అందరు సిద్ధం కావాలని. దేశంకోసం విజయితీగా శ్రమించి పనిచేయాలని అప్పుడే మన దేశం సుసంపన్నం కాగలదని ఆయన అన్నారు.

పత్రికలలో ప్రచురింపబడిన వార్తలను బట్టి చూస్తే సమ్మె అనివార్యమైనట్టు తనకు అభిప్రాయం కలగడం లేదని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ప్రజల సంక్షేమానికి, జాతి సంక్షేమానికి ఉద్యోగులు, వారి సంఘాలు బాధ్యులని, ఆయన అన్నారు.

ప్రయివేటు ఉద్యోగులపట్ల అనుసరించినట్టుగానే ప్రభుత్వోద్యోగుల పట్ల వ్యవహరించాలని, సంప్రతింపులు వివేకమైన పక్షంలో ఉద్యోగుల కోర్కెల పరిష్కారానికి చట్టబద్ధమైన పద్ధతులను అనుసరించాలని శ్రీ జయప్రకాష్ నారాయణ్ సూచించారు.

హోంమంత్రి, వివిధ మంత్రిత్వ శాఖలు, పార్లమెంటు ఈ సూచనను తీవ్రంగా పరిశీలించగలరన్న ఆశాభావాన్ని శ్రీ జయప్రకాష్ నారాయణ్ వ్యక్తం చేశారు.

సమ్మెపట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు చాలా "తీవ్రంగానే వున్నదన్న" అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సమ్మె తరువాత, సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను పెద్ద ఎత్తున తొలగించడం, పన్సెషన్‌లో వుంచడం, తదితర ప్రతీకార చర్యలు గైకొనడంవల్ల, ఉద్యోగులలో మొండివైఖరి ప్రబలగలదని, అట్టిదేశానికి ప్రమాద హేతువని శ్రీ జయప్రకాష్ నారాయణ్ హెచ్చరించారు.

ప్రభుత్వం ఉదాసీన వైఖరితో వ్యవహరించాలని ఆయన సూచించారు.

శ్రీ బాజ్‌పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెపట్ల తమ పార్టీ వైఖరిలో ఎట్టి మార్పు లేదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయ్ నేడు స్పష్టం చేశారు. తమ పార్టీలో ఈ విషయమై ఎట్టి బేధాభిప్రాయాలు కూడా లేవని ఆయన చెప్పారు.

కేంద్రం ఆర్డినెన్సును ఉల్లంఘించరాదని కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పార్లమెంటు సభ్యుడు శ్రీ బలరాజ్ మధోక్ విజ్ఞప్తిచేసినట్టు వచ్చిన వార్తల విషయమై ప్రస్తావించి, ఇటీవల ఇండోర్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను వ్యతిరేకించరాదని పార్టీ కేంద్ర కార్యవర్గం నిర్ణయించినట్టు శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు కార్యవర్గం సమావేశానికి శ్రీ మధోక్ ఆలస్యంగా వచ్చినందున, ఈ నిర్ణయం ఆయనకు తెలియకపోవచ్చునని శ్రీ బాజ్‌పాయ్ వివరించారు.

శ్రీ సి. వి. కె. రావు అక్షేపణ

హైదరాబాద్, సెప్టెంబర్ 25— తంతి తపాలాశాఖ ఆంధ్రప్రదేశ్ వర్కిల్ ఉద్యోగుల ట్రేడ్‌యూనియన్ ఉద్యమాన్ని అణచివేయడానికై కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను శాసనసభ్యుడు ప్రదేశ్ వర్కిల్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ సి. వి. కె. రావు అక్షేపించారు.

ఇటువంటి అణచివేత చర్యలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిన పోగా అటువంటి అమానుష ప్రవర్తన, చర్య మరింత విరోధించడానికై మొత్తం ట్రేడ్ యూనియన్ ఉద్యమం కృతనిశ్చయాన్నే ఏర్పాటు చెయ్యగలదని శ్రీ రావు హెచ్చరిస్తూ ఒక పత్రికా ప్రకటన చేశారు.

కేంద్ర ప్రభుత్వం అణచివేత చర్యలకూ, వగపట్టినధోరణికీ స్వస్తిచెప్పి, యథాతథ పరిస్థితిని విజ్ఞులూ, సంప్రతింపుల ద్వారా సమస్యలను పరిష్కరించాలని శ్రీ రావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ శ్రీరాములు అక్షేపణ

హైదరాబాద్, సెప్టెంబరు 25— సెప్టెంబరు ఒకటిన "రూల్ ప్రకారం పని" ప్రారంభించిన ఉద్యోగులను బెదిరింపడం, బలవంతపెట్టడం ధోరణిలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు వైఖరికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ఎస్. టి. జి. ఓ. ల సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు నేడు తీవ్రమైన అక్షేపణ తెలిపారు.

ఉద్యోగులు తమ పని బరువు బాధ్యతలను తగ్గించుకొనే నిమిత్తం "రూల్ ప్రకారం పని" కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విద్యుచ్ఛక్తి తగినంతగా పెంచి, పని బరువు బాధ్యతలను తగ్గించవలసిన అవసరంపై గత నవంబర్‌నుంచి ఎన్ని రాయబారాలు నడిపినప్పటికీ బోర్డును సమాధాన పరచడం కుదరలేదని శ్రీ శ్రీరాములు తెలిపారు. ఉద్యోగులతో బోర్డు సెప్టెంబరు 28 కి ముందే సంప్రతింపులు ప్రారంభించవలసిందే అ కార్యక్రమాన్ని తీవ్రతరం చెయ్యడం, అన్ని శాఖలలోకి విస్తరించడం "మాకు తప్పనిసరి" అవుతుందని వారు తెలిపారు.

ఆ కార్యక్రమం ప్రస్తుతం విద్యుచ్ఛక్తి బోర్డు, రెవెన్యూ కార్యాలయాలకు మాత్రమే పరిమితం.

రెవెన్యూ కార్యాలయాల ప్రతినిధులు వచ్చే ఆదివారం గుంటూరులో సమావేశమౌతారు, అప్పుడే భవితవ్యంలో తీసుకొనతగిన చర్యలను గురించి నిర్ణయం ఖరారుతుంది.

'ఉద్యోగులపై ప్రతీకార చర్యలు గైకొనకుండా నిరోధించాలి'

రాష్ట్రపతికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై ప్రతీకార చర్యలు గైకొనకుండా నిరోధించి, ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషి ప్రాణాలను కాపాడవలసిందిగా శ్రీ ముల్కా గోవిందరెడ్డి, ప్రజాసోషలిస్టు ఎం. పి. శ్రీ కె. అక్కపల్లు విన్న రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

శ్రీ జోషి ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షులు. ఉద్యోగులపట్ల కేంద్రం దమనకాండకు నిరసనగా ఆయన తమ విరాహార దీక్షను కొనసాగిస్తున్నారు.

వెంటనే విరశన దీక్షను విరమించవలసిందిగా ఏ. ఎస్. పి. జాతీయ కార్యవర్గం స్థాయీ సంఘం విన్న శ్రీ జోషికి విజ్ఞప్తి చేసింది.

"ఆందోళన కొనసాగించవద్దు"

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు శ్రీ జి. సంజీవరెడ్డి సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 25— 19 వ తేదీ సమ్మెను గురించి ఇంకా ఆందోళన చేయవలదని శ్రీ జి. సంజీవరెడ్డి ప్రభుత్వోద్యోగులకు సలహా యిచ్చారు.

ఇకముందు కూడా ఆందోళన సాగించిన మూలంగా ప్రజల సానుభూతిని కోల్పోగలరని ఉద్యోగులను ఆయన హెచ్చరించారు.

ఇదే ధోరణిలో వ్యవహరించిన పక్షంలో అశాంతి ఇంకా ప్రబలగలదని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం రసాయనాల శాఖలో మంత్రి శ్రీ కె. రఘురామయ్య సెప్టెంబర్ 28 వ తేదీన ఇక్కడి నుంచి కలకత్తా వెళ్ళి, మరుసటి రోజు అక్కడ వుంటారు. ఆయన 28 వ తేదీన కలకత్తా నుంచి విశాఖపట్నం వెళ్ళి అక్కడ రెండు రోజులు వుంటారు.

శ్రీ రఘురామయ్య 30 వ తేదీన విశాఖపట్నం నుంచి విమానంలో బయలుదేరి సాయంత్రం 3.30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

బంగారం కంట్రోల్ చట్టం వివాదం

సుప్రీం కోర్టులో బొంబాయి వడ్డీ వ్యాపారి రిట్ పిటిషన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— బంగారం కంట్రోల్ చట్టం రాజ్యాంగం బొచిత్యాన్ని ప్రశ్నిస్తూ దాఖలు చేసిన రిట్‌పిటిషన్ విచారణకు విన్న సుప్రీంకోర్టు అంగీకరించింది.

బొంబాయి వడ్డీ వ్యాపారి శ్రీ హెచ్. ఆర్. బంతియా ఈ వివాదాన్ని లేవనెత్తారు.

ఆ చట్టంలోని 16వ నిబంధన అమలును నిలుపుదలచేస్తూ కోర్టు స్టే ఆర్డరును మంజూరుచేసింది.

ఈ నిబంధన ప్రకారం శ్రీ బంతియా అధీనంలోవున్న బంగారు ఆభరణాలను, వస్తువులను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

దొంగధాన్యం పట్టివేత

రాష్ట్రవ్యాప్తంగా నిఘా సిబ్బంది దాడులు

హైదరాబాద్, సెప్టెంబర్ 25— ఆహార శాఖ నిఘా విభాగం సిబ్బంది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో హఠాత్తుగా దాడులు జరిపి రు. 116 వేల విలువగల 1031 క్వింటాల్స్ ఆహార ధాన్యాలను పట్టివేసినట్లు నిఘావిభాగం ప్రధానాధికారి శ్రీ జి. గురువాతరావు నేడిక్కడ తెలిపారు.

లైసెన్సు లేకుండా ఆహారధాన్యాల వ్యాపారం సాగిస్తున్నందుకు హైదరాబాదు నగరంలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. లైసెన్స్ ఉల్లంఘనను అధిగమించినందుకు మరొక వ్యక్తిని అరెస్టు చేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరుతాలూకాలోని ముందూరులో బియ్యం మిల్లు ఒకదానిపై దాడిజరిపి రూ 27 వేల విలువగల 358 క్వింటాల్స్ ఆహారధాన్యాలను స్వాధీనపరచుకొనడం జరిగినది.

గుంటూరు-కర్నూలు రోడ్‌లో 158 బస్తాల బియ్యాన్ని దొంగరవాణా చేస్తున్న మూడు లారీలను శుక్రవారం రాత్రి పిలవేసి బియ్యాన్ని స్వాధీనపరచు కొనడం జరిగినది.

బియ్యాన్ని దొంగరవాణా చేస్తున్న ఒక లారీని వెన్నాడి, ఆంధ్ర-మైసూరు సరిహద్దుపై నిలవేసి రూ 9100 విలువగల 78 బస్తాల బియ్యాన్ని పట్టివేయడం జరిగినది. ఇట్లా స్వాధీనపరచుకొన్న వరుకు అనంతపురం జిల్లాలోని గుంటకల్‌లోని కాకతీతిన దొంగ రవాణాదారు ఒకనికి చెందినట్లు తెలుస్తున్నది.

ఈ దాడులలో మొత్తం 19 మంది అరెస్టు అయ్యారు.

వర్ధమాన దేశాలకు ఆర్థిక సహాయం

సంపన్న రాజ్యాలపై ఎక్కువగా ఆధారపడడం శ్రేయస్కరం కాదని శ్రీమతి గాంధి హెచ్చరిక

ఇండియా - బ్రెజిల్‌ల స్నేహసంబంధాలు మరింతగా పటిష్ఠం కావాలని ఆకాంక్ష

బ్రసీలియా, సెప్టెంబర్ 25—

వర్ధమాన దేశాలు ఆర్థిక సహాయంకోసం సంపన్న దేశాలపై ఎక్కువగా ఆధారపడడం శ్రేయస్కరం కాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హెచ్చరించారు

ప్రపంచంలో అన్ని దేశాలు శాంతి సామరస్యాలతో వ్యవహరించాలని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

బ్రెజిల్ ప్రెసిడెంట్ ఆర్థర్ దాకోస్టా ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ, ప్రస్తుతం లభ్యమౌతున్న ఋణసహాయంతిరిగి చెల్లించే దానంగా పరిగణించాలా, లేదా రాజకీయ మద్దతుకు పెట్టుబడిగా పరిగణించాలా అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రశ్నించారు.

స్వాతంత్ర్యం సముపార్జించుకొన్న తరువాత ఇండియా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని, అయినప్పటికీ ప్రజల కృషివల్ల ఇండియా గణనీయంగా అభివృద్ధి చెందినదని శ్రీమతి గాంధి వివరించారు. అయినా సమస్యలు ఇంకా తొలగిపోలేదని, ప్రజలలో పేదరికం సమస్యను ఇంకా నిర్మూలించవలసివున్నదని ఆమె చెప్పారు.

సంపన్న దేశాలకు, వర్ధమాన దేశాలకు మధ్య పెరుగుతున్న వ్యత్యాసాలు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో నిరాశ, నిస్పృహ, ఆసంతృప్తులను రేకెత్తిస్తున్నట్టు ప్రధాని ఉద్ఘాటించారు.

ఇండియా, బ్రెజిల్‌ల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా పటిష్ఠం కావాలన్న ఆకాంక్షను శ్రీమతి గాంధి వ్యక్తం చేశారు.

నిరాయుధీకరణ సమస్య

నిరాయుధీకరణ సమస్య విషయమై ప్రధాని శ్రీమతి గాంధి ప్రస్తావించి, ప్రపంచంలో సుస్థిర శాంతికి నిరాయుధీకరణ ఒడంబడిక అవసరమని అన్నారు. అణ్వాయుధాల వ్యాప్తికి ఇండియా వ్యతిరేకమని, అయితే శాంతి ప్రయోజనాలకు అణుశక్తి విజ్ఞానం అభివృద్ధికి అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం అడ్డంకం కారాదని అన్నారు.

ఈ సందర్భంగా బ్రెజిల్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు ప్రగాఢం కావాలన్న ఆకాంక్షను వెలిబుచ్చారు.

ఇండియా — బ్రెజిల్‌ల సంబంధాలను గురించి ఆయన వివరించారు. ఇరు దేశాలు ఒకేవిధమైన సమస్యలను ఎదుర్కొంటున్నవని ఆయన అన్నారు.

ఇండియా—బ్రెజిల్ దేశాలు త్వరితగతిని పురోగతిని సాధిస్తున్నవని, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలను వినియోగించే విషయమై సహకారానికి రెండు దేశాల మధ్య పరస్పర అవగాహన ఏర్పడినదని, ఇందుకు సంబంధించిన ఒడంబడికపై త్వరలో సంతకాలు జరగగలవని బ్రెజిల్ ప్రెసిడెంట్ వివరించారు.

కొన్ని వారాలుగా ప్రధాని ఇందిర రాక కోసం ఎదురుచూస్తున్న బ్రెజిల్ పత్రికలు విన్న ప్రధాని ఇందిర బ్రెజిల్ సందర్శనకు సంబంధించిన వార్తలను ప్రముఖంగా ప్రచురించాయి, కొన్ని పత్రికలు ముఖచిత్రంగా శ్రీమతి గాంధి బొమ్మను ప్రచురించాయి.

'వేదాంతవర్తిని మహావిద్యాలయ నిర్వహణలోలోపాలు

దర్యాప్తుకు ముఖ్యమంత్రికి విద్యార్థుల విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 25— వేదాంతవర్తిని మహావిద్యాలయం విద్యార్థుల సంఘం ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తూ తమ కళాశాల నిర్వహణలో లోటు పాట్లను గురించిన ఆరోపణలపై దర్యాప్తు చెయ్యవలసినదిగా కోరారు.

కళాశాలలో కార్యకలాపాలను సరి చేయడానికై ఎండోమెంట్స్ కమిషనర్ తదితర ఉద్యోగులు జోక్యం కలిగించుకొనాలని విద్యార్థులు కోరారు.

తమ హాస్టళ్ళలో కులతత్వాలు, వర్గతత్వాలను పాటిస్తున్నారనీ, బ్రాహ్మణేతరులపట్ల "శూద్రుల"వలె "వంకిధాహ్యాల" వలె ప్రవర్తిస్తున్నారనీ, శైవులకు ఒకటీ, వైష్ణవులకు మరొకటి వేరు వేరు హాస్టళ్ళను నిర్వహిస్తున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం ఇచ్చిన హాస్టల్ గ్రాంట్లను విద్యార్థులకు ముట్టచెప్పకుండా దుర్వినియోగపరుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన యోగ్యతా వేతనాలను కూడా ప్రిన్సిపాల్, వారి బంధువులు దుర్వినియోగపరిచారని ఆరోపించడం జరిగినది.

ఈ కార్యకలాపాలను గురించి ఉన్నత స్థాయిలో దర్యాప్తు జరిపితేనే గాని పరిస్థితి విజ్ఞస్వరూపం బయట పడదని విద్యార్థుల సంఘం తమ విజ్ఞప్తి పత్రంలో సూచించారు.

హైదరాబాద్‌లో మాజీ సైనికుల సంఘ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 25— ఇటీవల ఇక్కడ మాజీ సైనికుల సంఘ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి మేజర్ అబ్దుల్ జబార్ ఖాన్ (రిటైర్డ్) అధ్యక్షత వహించారు.

సంఘం ఇంతవరకు సాగించిన కలాపాలను సంఘ కార్యదర్శి వివరించారు.

మాజీ సైనికోద్యోగులపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యవైఖరికి ఈ సమావేశంలో సంఘం తీవ్రమైన విరసన ప్రకటించింది.

మిలిటరీ ఉద్యోగులందరు తమ రక్తాన్ని సర్వీసులో పూర్తిగా వోర్చేసిన తరువాత బయటకు వచ్చేస్తారని కొందరికికాళ్ళు కళ్ళు పోతే, మరి కొందరికి ప్రాణాలేపోగా వారి కుటుంబాలు అనాథలై పోతాయని, అటువంటి కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం విధారకరమని ఆ సమావేశం పేర్కొన్నది.

మాజీ సైనికులుగా నేడు పనిచేయగలుగుతున్న సలభైవేల మందిలో సుమారు ఇరవైవేలమంది అయినా తుపాకులు చేతబట్టి యుద్ధానికి సన్నద్ధంకాగల శక్తితో వున్నారని ఆ సంఘం తెలియజేసింది.

ఈ సమావేశం కార్యదర్శి వందన సమర్పణతో ముగిసింది.

జీవితభీమా సంస్థ అధికారి బర్తరఫ్

హైదరాబాద్, సెప్టెంబరు 25— ప్రీమియం మొత్తాల దుర్వినియోగం కారణంగా జీవితభీమాసంస్థ విజయనగరం ఉప కార్యాలయం అభివృద్ధిఅధికారి టి. దేవిడ్‌సు ఉద్యోగంనుంచి తొలగించడం జరిగినది.

పంచదారకు కంట్రోలు

పూర్తిగా తొలగింపుకై కృష్ణాజిల్లా జనసంఘం విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 25— పంచదారపై పాక్షిక కంట్రోలు ఉండడంవల్ల పరోక్షంగా ప్రభుత్వమే బ్లాకుమార్కెట్టును ప్రోత్సహించినట్లయినదని, ద్వంద విధానానికి స్వస్తిచెప్పి కంట్రోలును పూర్తిగా తొలగించడం సముచితమని విన్న ఇక్కడి సమావేశమయిన కృష్ణాజిల్లా భారతీయ జనసంఘం కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించినది.

సమావేశంలో కృష్ణాజిల్లాలోని 18 సమితులలో జనసంఘం మండల సమితులను ఏర్పాటుచేయవలెనని, అదు వేల ప్రాథమిక పాఠశాలలను పూర్తిచేయవలెనని నిర్ణయించారు.

కృష్ణాజిల్లాలో జనసంఘం కార్యక్రమాన్ని విస్తరింపచేసేందుకు ఆర్గనైజరుగా శ్రీ బోను వెంకటేశ్వరరావును నియమించారు.

సమావేశానికి ప్రదేశ్ సహాయ సంఘటన కార్యదర్శి శ్రీ కొల్లిమర్ల వేంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

సమావేశంలో విభాగ్ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు పి. వి. నరసారెడ్డి, మేడి శెట్టి నరసింహారావు, బాయన ఇప్పారావు, శ్రీధరభరతశాస్త్రి, డి పి. రామచంద్రరావు ప్రభృతులు పాల్గొన్నారు.

గోదావరి ఖనిలో విద్యా శాఖాధికారి పర్యటన

గోదావరి ఖని, సెప్టెంబరు 25— ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖడిప్యూటి డైరెక్టరు శ్రీవి. రామచంద్రన్ ఇటీవల ఈ ప్రాంతాలలో విద్యావసరాలను తెలుసుకునే నిమిత్తం ఇక్కడకు వచ్చారు.

ఆయన కాలనీ ప్రాంతంలో పర్యటించారు. ఆయనకోసాలు కరీంనగరం జిల్లా పరిషత్తు విద్యాశాఖడిప్యూటి సెక్రటరీ కూడా వున్నారు.

ఆ సాయంత్రం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శ్రీతేమూర్నీకర్ అధ్యక్షతన జరిగింది.

ఇటీవలే గోదావరి ఖనిలో నెహ్రూ స్మారక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల స్నాతకోత్సవం జరిగింది. ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. భద్రయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

జాతీయ బహుమతి గ్రహీతకు నిడదవోలులో పౌరసన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, సెప్టెంబరు 25— న్యూఢిల్లీలో ఎడ్యుకేషనల్ రిసెర్చి ట్రయినింగ్ సెంటర్ కౌన్సిల్‌వారు ఏర్పరచిన సెమినార్ రీడింగ్సు పోటీలలో "నూతన పద్ధతిలో సైన్సు బోధన" అనే విషయం గురించి వ్యాసం వ్రాసి జాతీయ బహుమతిని పొందిన శ్రీ అయ్యగారి సత్యనారాయణమూర్తికి నిడదవోలు మునిసిపాలిటీ హైస్కూలు ఆవరణంలో సభ జరిపి, పౌరసన్మానం చేసినది.

కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ బి. వి. ఎల్. ఎన్. రాజు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. సూర్యనారాయణ, సర్వశ్రీ టి. సుబ్బారావు, గోపరాజు వెంకటానందం, ఇర్లపాటి వెంకన్న, వి. జోగిశాస్త్రి, మరికొంతమంది మాట్లాడారు.

శ్రీ సత్యనారాయణమూర్తి ఉచితరీతిన సమాధానం చెప్పారు.

శ్రీ టి. వి. రత్నం అభివందనంతో సభ ముగిసింది.

లయన్స్ క్లబ్బు

నిడదవోలు లయన్స్ క్లబ్బువారు కూడా శ్రీ ఈడుగంటి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సమావేశమై శ్రీ అయ్యగారి సత్యనారాయణమూర్తిని సన్మానించారు.

కార్యదర్శి శ్రీ ఎం. వి. రమణరావు స్వాగతం పలికారు. బహుమతి గ్రహీత శ్రీ సత్యనారాయణమూర్తి తాము వ్రాసి బహుమతిని గెలుపొందిన వ్యాసాన్ని చదివారు.

విద్యార్థుల ఉపయోగం నిమిత్తం త్వరలోనే "విమోక్లబ్బు" అనే సంఘాన్ని స్థాపించగలమని లయన్స్‌క్లబ్బు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ తెలిపారు.

కిరాణా కొట్ల మూసివేత

నిడదవోలు సెప్టెంబరు 25— మునిసిపల్ కార్యదర్శి, శానిటరీ ఇనస్పెక్టరు కిరాణా కొట్లనుంచి ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం కింద తీస్తున్న శాంపిల్సుకు అసమ్మతి సూచకంగా ఇటీవల ఒక రోజు కిరాణా వర్తకులు తమ కొట్లను మూసివేశారు.

సమిశ్రగూడెం సమితిలో జిల్లా అభివృద్ధి మండలి సమావేశం

నిడదవోలు, సెప్టెంబరు 25— పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధి మండలి సమావేశం మొన్న ఇక్కడకు సమీపాన వున్న సమిశ్రగూడెం పంచాయతీ సమితి కార్యాలయంలో జరిగినది. సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పంచాయతీ అధ్యక్షులు వచ్చారు. సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ ఎం. కృష్ణారావు అధ్యక్షత వహించారు. అసిస్టెంటు కలెక్టరు, బి. డి. ఓ. శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ సమావేశం ఉద్దేశాలను వివరించారు.

కింగవరం అవ కాల్వను మరమ్మతు చేయడానికి, దలివాడునుంచి మూరు కాల్వల మెగవరకు వున్న ఎర్రకాల్వను పంచాయితీలు వసూలుచేసే సొమ్ముతో చెడల్పు చేయడానికి. పంచాయతీ సమితికి ఒక ట్రాక్టరును కొనడానికి నిర్ణయించారు.

రు. 184 లక్షల అంచనాలతో మెదక్ జిల్లాకు ప్రణాళిక

ప్రభుత్వానికి పంపినట్టు పరిషత్తు స్థాయీసంఘంలో కలెక్టర్ వెల్లడి

సంగారెడ్డి సెప్టెంబరు 25—

మెదక్ జిల్లా పరిషత్తు మొదటి స్థాయీసంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ వి పి. రామారావు జిల్లాలోని నీటివనరుల అభివృద్ధికి, త్రాగునీటి బావుల త్రవ్వకానికి, అసంపూర్తిగా వున్న కార్యక్రమాలను పూర్తిచేసేందుకు వీలుగా రు. 184 లక్షల అంచనాలతో జిల్లా ప్రణాళికను రూపొందించి ప్రభుత్వం మంజూరుకోసం పంపినట్టు వెల్లడించారు.

సభ్యులు, జిల్లా అధికారులు, పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఏ. జగపతిరావు సమావేశంలో పాల్గొన్నారు.

సహకార శాఖ మంజూరుచేసిన రెండు లక్షలు రెండువందల బావులకు, రెండవ వాయిదా కింద రు. 1.55 లక్షలు 155 బావులకు మొదటి వాయిదా కింద పది సమితుల ప్రాంతాలలో రైతులకు చెల్లించేట్టు స్థాయీ సంఘం తీర్మానించినది.

నాల్గవ స్థాయీ సంఘం జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారిణి కుమారి లక్ష్మీకాంతం సమర్పించిన వివిధ ప్రకారం నిజాంపేట, సర్దానా గ్రామాలలో అయిదు వేల రూపాయలతో రెండు ఉరుపుల తయారీ కేంద్రాలను స్థాపించడానికి తీర్మానించారు.

సమావేశంలో పాల్గొనిన హైదరాబాద్, శ్రీ సంక్షేమ శాఖ ప్రాంతీయ సహాయ డైరెక్టరు శ్రీమతి కృష్ణకుమారి ఎన్. రావు కోరికపై, శిశు, శ్రీ సంక్షేమ ఎతకాల స్థాపనకు జిల్లా పరిషత్తు సాధారణ నిధులనుంచి అయిదు శాతం కేటాయింపు కింద ఎనిమిది వేల రూపాయలను ఇవ్వడానికి పరిషత్తు అధ్యక్షులు అంగీకరించారు.

జిల్లాలోని 2,500 నీటివనరుల మరమ్మతులకు వచ్చే మార్చి లోపల సమితుల ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ల ఎస్టిమేట్లు తయారుచేసి పంపవలెనని అరవస్థాయి సంఘం ఆదేశించినది.

ప్రణాళికేతర ఎద్దులకింద నీటి వనరుల పథకాలకు కేటాయించిన రు. 3,30,300 లలో గత జులై అంతానికి రు. 1,71,271 లు వ్యయమయినది.

పాత కార్యక్రమాలను పూర్తిచేసి, పాత బకాయిలను చెల్లించే వరకు కొత్త కార్యక్రమాలను తీసుకోరాదని స్థాయీ సంఘం తీర్మానించినది.

విపణివీథి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 25—

వెండి 1 కిలోగ్రాము	604.00
10 గ్రాములు	6.10

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	388.00
పాలకొల్లులో	370.00
అమలాపురంలో	340.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపల్లు	51.55
నెంబర్లు	58 00

బియ్యం (కొత్తవి)

అక్కుపల్లు	107.00
నెంబర్లు	122.00

అపరాలు

మినుములు	130.00
పెసలు	110.00
శనగలు	105.00
వేరుశనగ నూనె	386.50

మద్రాసు

మద్రాసు, సెప్టెంబరు 24— (ఓపెనింగ్)

వేరుశనగపప్పు	153.00
వేరుశనగ నూనె	380.00
వేరుశనగ పిండి	40.50
ఆముదం నూనె	300.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 25— శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	100.00 110.00
పచ్చి జొన్నలు	78.00 90.00
ఎర్ర జొన్నలు	82.00 85.00
పసుపు	400.00 445.00
కందులు	124.00 125.00
చిన్న కందులు	120.00 125.00
ఎర్ర కందులు	115 00 120.00

అంతర్జాతీయ ఆర్థిక అభివృద్ధికి కృషి

బ్రజిలియాలో ప్రధాని వివరణ

శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం బ్రెజిల్ ప్రెసిడెంట్ విందు

బ్రసీలియా, సెప్టెంబర్ 24—

అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధికి చర్యలు గైకొనాలని ఇండియా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి రాత్రి ఇక్కడ సూచించారు.

మణిపూరు అసెంబ్లీ వాయిదా

స్పీకర్ ఆకస్మిక చర్య

ఇంఫాల్, సెప్టెంబర్ 24— మణిపూర్ అసెంబ్లీని నేడు స్పీకర్ 25 వ తేదీ వరకు ఆకస్మికంగా వాయిదా వేశారు.

ప్రతిపక్ష నాయకుడు లవ్వన్‌సింగ్ (ఎస్. ఎస్. పి.) ఈ ప్రాంతం అభివృద్ధి కృషి సమస్యయినికి కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రం గైకొన్న నిర్ణయంపై వాయిదా తీర్మానం ప్రతిపాదించగలనని పట్టుబట్టడంతో స్పీకర్ నిరోల్‌హో అసెంబ్లీని వాయిదా వేశారు.

అసెంబ్లీ సమావేశం నిన్న ప్రారంభమయింది. సమావేశం ఈ నెల 27వ తేదీన ముగియవలసి వుంది.

వాయిదా తీర్మానం ప్రతిపాదనను ముఖ్యమంత్రి వ్యతిరేకించారు. కేంద్రం నిర్ణయంపై ప్రభుత్వానికి అధికారిత్యా ఎట్టి సమాచారం లేదని ఆయన అన్నారు.

ఇంద్రప్రస్థ భవనంలో లాఠీచార్జీ

అనవసరమైన చర్యగా డిప్యూటీ కమిషనర్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24—కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో పోలీసులు ఇంద్రప్రస్థ భవనంలో ప్రవేశించి, లాఠీచార్జీ చేయవలసిన అవసరం లేదని ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ శ్రీ బిరన్ టాండన్ తమ వివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ టాండన్ తన వివేదికను లెఫ్టినెంట్ గవర్నరుకు నివేదించారు.

తిరుపతిలో రేడియో కేంద్రం

రాష్ట్ర జనసంబంధశాఖ మంత్రి వివరణ

మద్రాసు, సెప్టెంబరు 24— వార్షిక ప్రణాళికాకాలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిలో రేడియో కేంద్రాన్ని ప్రారంభించాలని కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కోరుతుందని రాష్ట్ర జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కేంద్రం ఏర్పాటు చేయడానికి సాధ్యం కాకపోతే, రిలే కేంద్రం అయినా ఏర్పాటు చేయాలని కోరతామన్నారు.

ప్రస్తుతం కడప, విశాఖపట్నంలో వున్న రిలే కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం కోరుతున్నదని కూడా ఆయన చెప్పారు.

టిక్కెట్లు లేని ప్రయాణీకులకు నెల్లూరులో శిక్షలు

నెల్లూరు, సెప్టెంబరు 24— ఈ నెల 20, 21 వ తేదీలలో బిట్రగుంట - నెల్లూరు స్టేషన్ మధ్య టిక్కెట్టు చెకింగ్ స్క్వాడ్ 14 మంది రైలులో టిక్కెట్టు లేని వాళ్ళను పట్టుకొని అక్కడి కక్కడే 40 మందిదగ్గరు 90 లని కట్టించారు టిక్కెట్టు లేని ప్రయాణీకులు ఇంకా 40 మంది రు.363 ను కట్ట వలసివున్నది. వారు కట్టలేదు రైల్వే పస్లుక్లాస్ మేజిస్ట్రేట్ విచారించి 40 మందిని జైలుకుపంపారు.

శ్రీ డి. గజపతిరావు యాజమాన్యాన 14 మంది వలంటీర్ల సహాయంతో ఈ దాడులు జరిగాయి. ఈ పద్ధతిగా వారానికి మూడు నాలుగుతోందని టికెట్టు కలెక్టరు శ్రీ పూర్ణచంద్రరావు వివరించారు.

విజయనగరం లయన్సు క్లబ్బు సమావేశం

విజయనగరం, సెప్టెంబరు 25—స్థానిక లయన్సు క్లబ్బు సమావేశం మొన్న క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన మెహాక్ లాడ్జి భవనంలో జరిగినది. ముఖ్య అతిథిగా శ్రీ వీ. నారాయణరావు హాజరయారు.

తుంగారి లయన్సు క్లబ్బును అతిథిగా వచ్చిన లయన్ శ్రీ కె. గణపతిని క్లబ్బు వారు సత్కరించి క్లబ్బు పతాకాన్ని బహూకరించారు.

శ్రీ జి. రామచంద్రరావు వందన సమర్పణం చేశారు.

అంతర్జాతీయ రంగంలో సహజీవన సిద్ధాంతం అమలుపట్ల ఆమె ఆశాభావం వ్యక్తపరచారు.

"ప్రస్తుతం సిద్ధాంత గందరగోళ యుగంలో మధ్యమ మార్గం అన్వేషణకు ఇండియా కృషి చేస్తున్నది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి దృష్ట్యా శాంతియుత సహజీవనం అవసరమని స్పష్టమవుతున్నదని ఆమె అన్నారు.

బ్రెజిల్ ప్రెసిడెంట్ ఆమె గౌరవార్థం యిచ్చిన విందు సందర్భంలో ప్రధాని ఇందిరాగాంధి ప్రసంగిస్తూ విజ్ఞమైన ఆర్థిక స్వాతంత్ర్య సాధనకోసం అభివృద్ధిచెందిన దేశాల నుంచి సహాయాన్ని ఇండియా కోరిందని అన్నారు.

"అయితే మా ప్రజలు ఇప్పుడు కొన్ని ప్రశ్నలను వేస్తున్నారు. ప్రస్తుతం వస్తున్న సహాయం తిరిగి చెల్లించే దానంగా పరిగణించాలా? అని ప్రశ్నిస్తున్నారు. అంతే కాదు. రాజకీయంగా తోడ్పాటు పొందడానికి పెట్టుబడి కాదా? అని కూడా వారు ప్రశ్నిస్తున్నారు" అని ఆమె అన్నారు.

ప్రధాని బజిలియా ఆగమనం

బ్రజిలియా, సెప్టెంబరు 24—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి భారతీయ కాలమానం ప్రకారం 8-10 గంటలకు ఇక్కడకు వచ్చారు.

రేపు మధ్యాహ్నం వరకు ఆమె ఇక్కడ వుంటారు.

ఉన్నత విద్యారంగం

ప్రణాళికలోగల లోపాలను తొలగించాలని రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 — ఉన్నత విద్యారంగానికి సంబంధించిన ప్రణాళికలు, ఏతకాల విషయంలో ఏదోలోపం వున్నదని రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ నేడు పేర్కొన్నారు.

పరిస్థితిని పూర్తిగా పరిశీలించి, విధానాలలో మార్పులను తీసుకురావాలని రాష్ట్రపతి సూచించారు.

ఉన్నత విద్యాభ్యాసం పొందిన విద్యార్థి బాధ్యతాయుతుడైన పౌరుడుగా, ఆత్మవిశ్వాసంగల వ్యక్తిగా జాతీయ అభివృద్ధికి దోహదం చేయగలవారుగా రూపొందించడానికి అవసరమైన చర్యలను గైకొనాలి" అని డాక్టర్ జాకిర్ హుస్సేన్ అన్నారు.

శ్రీ గురుతేగ్ బహదూర్ కిల్పా కళాకారుల నూతన భవనానికి రాష్ట్రపతి శంకుస్థాపన చేస్తూ కడచిన శతాబ్ది ప్రథమార్ధ భాగంలో ఉన్నత విద్యాభ్యాసం దుర్లభంగా వుండేదని, ద్వితీయ అర్ధభాగంలో పరిస్థితి అందుకు భిన్నంగా వున్నదని అన్నారు.

ఇప్పుడు ఉన్నత విద్యాభ్యాసం అంత కష్టమైన పని కాదని రాష్ట్రపతి అన్నారు. అయితే ఈ పరిస్థితి కొన్ని సమస్యలను పరిష్కరించడంతోపాటు కొత్తగా అనేక సమస్యలను కూడా సృష్టించినట్టు ఆయన వివరించారు.

శ్రీ ఎస్. ఎం. జోషీతో శ్రీ డాంగే. శ్రీ ఖదిల్కర్ల సంప్రతింపులు

పూనా, సెప్టెంబర్ 24— ఎనిమిది రోజులుగా నిరాహారదీక్ష వహించిన శ్రీ ఎస్. ఎం. జోషీకో కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. డాంగే, లోకసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ అర్. కె. ఖదిల్కర్ 15 నిముషాల పేపు సంప్రతింపులు జరిపారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో ఇంద్రప్రస్థ భవనంలోను, ఇతర ప్రదేశాలలో జరిగిన సంఘటనలను గురించి శ్రీ డాంగే శ్రీ జోషికి వివరించారు.

ఈ తరుణంలో శ్రీ జోషీ నాయకత్వం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

8 వేలమంది తాత్కాలిక ఉద్యోగులకు ఉద్వాసన

కొత్తవారి నియామకానికి పోస్టుమాస్టర్స్ జనరల్‌కు ఆదేశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24—

దేశం మొత్తం మీద తొలగించబడిన ఎనిమిది వేల మందికి పైగా తాత్కాలికోద్యోగుల స్థానంలో కొత్తవారిని చేర్చుకోవాలని పోస్టు మాస్టర్స్ జనరల్‌ను కోరినట్టు తెలుస్తున్నది.

న్యూఢిల్లీలోని అధికార వర్గాలను బట్టి తంతి, తపాలా శాఖలోని 8453 మంది తాత్కాలికోద్యోగులను సర్వీసుల నుంచి తొలగించడమో, లేక ఒకనెలనోటీసు ఇవ్వడమో జరిగినట్టు తెలుస్తున్నది. సెప్టెంబరు 19 న జరిగిన శాసనోల్లంఘన సమ్మెలో పాల్గొన్నందుకు 1573 మందిని సస్పెండ్ చేశారు.

ఈ పరిస్థితి ఉన్నప్పటికీ దేశంలోని తంతి, తపాలా కేంద్రాలలో, కొద్ది కార్యాలయాలలో మినహా, పని మామూలుగా జరుగుతున్నట్టు అధికారవర్గాలు తెలియజేశాయి.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో విభేదాలు

ముఖ్యమంత్రి ఎన్నిక విషయంలో

భోపాల్, సెప్టెంబర్ 24 — ముఖ్యమంత్రిని మార్చే సమస్యపై సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు పొడచూపుతున్నట్టు తెలుస్తున్నది.

మంత్రివర్గానికి రాజా నరేష్‌సింగ్ నాయకత్వం వహించాలనే విషయంపై కొంతమంది సీనియర్ మంత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాలనుబట్టి ఈ విభేదాలు వ్యక్తమవుతున్నవి. ముఖ్యమంత్రి పదవికి ఆయన అర్హుడు కాదని వీరు భావిస్తున్నారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలోని ఇద్దరు సీనియర్ మంత్రులు శ్రీ వీరేంద్రకుమార్ సక్లేచా, శ్రీ బ్రిజ్ లాల్ వర్మలు రాజా నరేష్ చంద్ర సింగ్‌తో కలసి ప్రభుత్వ విమానంలో పరాంగర్ నుంచి భోపాల్ వచ్చారు. అదే విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

రాజాతో తాము జరిపిన చర్చలను గురించి ముఖ్యమంత్రి శ్రీ గోవింద్ నారాయణ్ సింగ్‌తో సంప్రతించడానికి వారు తిరిగి వచ్చారని భావిస్తున్నారు.

హైదరాబాద్, సెప్టెంబరు 24— కాసనమండలి అధ్యక్షులు శ్రీ పీదతల రంగారెడ్డి కర్నూలు వెళితారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లాలో పర్యటన జరుపుతారు. గాంధీ జయంత్యుత్సవాలలో పాల్గొంటారు.

లఘుపరిశ్రమలకు కేటాయించిననిధులు

ఇతరత్రా వినియోగించడం పట్ల పరిపాలన సంస్కరణలకమిషన్ పరిశీలకబృందంవిమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24—

లఘు పరిశ్రమలరంగం అభివృద్ధికి కేటాయించిన నిధులను ఇతర పనులకు రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించే పద్ధతి పట్ల పరిపాలనా సంస్కరణల కమిషన్ లఘు పరిశ్రమల పరిశీలనా బృందం తన అసంతృప్తిని ప్రకటించింది

శ్రీ ఎ. సి. గుహ నాయకత్వాన వున్న ఆ బృందం తన వివేదికను ఇటీవల పరిపాలనా సంస్కరణల కమిషన్‌కు సమర్పించింది. శ్రీ గుహ ఒకప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రిగా పని చేశారు.

లఘు పరిశ్రమల రంగానికి కేటాయించిన నిధులను ఇతర పనులకు రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించకూడదని ఆ బృందం గట్టిగా అభిప్రాయపడింది.

నిధులను ఇతర పనులకు మళ్ళించే అనారోగ్యకరమైన పద్ధతితోపాటు, రాష్ట్ర ప్రణాళికల కేటాయింపులో లఘుపరిశ్రమల రంగానికి తక్కువ కేటాయింపుడం జరుగుతున్నదని, లఘుపరిశ్రమలరంగం అప్రధానమనే అభిప్రాయంతో ఇది జరుగుతున్నదని, ఈధోరణిమూలంగా ప్రణాళిక ఆర్థిక, సాంఘిక లక్ష్యాలు దెబ్బతింటాయని ఆ బృందం అభిప్రాయపడింది.

రాష్ట్ర ప్రభుత్వాలు లఘు పరిశ్రమలకు రాష్ట్ర ప్రణాళికలో అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం వుందని ఆ బృందం అభిప్రాయపడింది. ఇందుమూలంగా ఉద్యోగ అవకాశాలు త్వరగా పెరుగుతాయని, ఆదాయాలలో వ్యత్యాసాలను తగ్గించడానికి ఉపయోగపడుతుందని, జాతీయ ఆదాయాన్ని సమానంగా పంపిణీచేయడానికి, స్థానిక పెట్టుబడి వనరులను, నైపుణ్యాన్ని సమీకరించడానికి వీలు కలుగుతుందని కూడా ఆ బృందం అభిప్రాయపడింది.

పారిశ్రామికాభివృద్ధి స్థాయిలలో ప్రస్తుతం వున్న వ్యత్యాసాలను తగ్గించడానికి, తక్కువ అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వంచేసే సహాయం దామాషా ఎక్కువగా వుండాలని సిఫార్సు చేసింది.

లఘు పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన జాతీయ విధానాన్ని స్పష్టంగా నిర్వచించవలసిన అవసరం వెంటనే ఉందని కూడా ఆ బృందం తన వివేదికలో తెలియజేసింది.

లఘు పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం

ఎర్నాకుళంలో జరిగే బోర్డు సమావేశంలో చర్చించే సూచన

కొచ్చిన్, సెప్టెంబరు 24—నాల్గవ ప్రణాళికా కాలంలో లఘు పరిశ్రమల అభివృద్ధి పథకం గురించి, నిరుద్యోగులైన ఇంజనీర్లు లఘు పరిశ్రమలు ప్రారంభించడానికి సహాయం చేసే ముసాయిదా పథకం గురించి ఈ నెల 27, 28 తేదీలలో ఎర్నాకుళంలో జరిగే లఘు పరిశ్రమల బోర్డు సమావేశంలో చర్చించే అంశాలలో వున్నాయి

ఆ సమావేశంలో రాష్ట్రాల పరిశ్రమల శాఖల మంత్రులు, పరిశ్రమల శాఖ డైరెక్టర్లు, లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్లు, లఘు పరిశ్రమల సంస్థ డైరెక్టర్లు, కేంద్ర లఘు పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన ఉన్నతాధికారులు, ప్రణాళికా సంఘం, రిజర్వు బ్యాంకి ప్రతినిధులు, వివిధ పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొంటారనుకుంటున్నారు.

ఆ బోర్డు సమావేశాన్ని కేంద్ర పరిశ్రమల అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ప్రారంభిస్తారు.

లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ శ్రీ కె.ఎల్. నంజప్ప నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఎర్నాకులంలో జరగబోయే బోర్డు సమావేశం చాలా ప్రాముఖ్యం కలదని, నాల్గవ ప్రణాళికా కాలంలో లఘు పరిశ్రమల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని రూపొందించుకోవడానికి ఆ సమావేశం ద్వారా వీలువడుతుందని చెప్పారు.

విజయవాడలో 40 చౌకబియ్యం డిపోలు

నేటినుంచి అమ్మకం ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 24—

విజయవాడ సెంట్రల్ కోపరేటివ్ స్టోర్స్ రేపటి నుంచి ఇక్కడ చౌక దుకాణాలను ప్రారంభిస్తుంది. పట్టణంలోని 40 దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను కంట్రోలు ధరలకు అమ్ముతారు.

స్టోర్సుడిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వి. కామేశ్వరరావు ఈ విషయాన్ని నేటి రాత్రి ప్రకటించారు. ముతక బియ్యం కిలో గ్రామ్ 89 పైసలకు అమ్ముతారని ఆయన తెలియజేశారు. ప్రతి కుటుంబం రోజుకు వాడుగు కిలో బియ్యం, ఒక కిలో గోధుమలు కొనుక్కోవడానికి వీలుంటుందని కూడా ఆయన చెప్పారు.

ఇందుకోసం కేంద్ర ఆహార సంస్థ లక్ష రూపాయల విలువ జేసే ముతక బియ్యాన్ని స్టోర్స్‌కు సరఫరా చేసింది.

ముగ్గురు రష్యన్ దౌత్య ఉద్యోగుల బహిష్కరణ

యూరోగ్వే ప్రభుత్వం చర్య

మాంటివిడో, సెప్టెంబర్ 24— 48 గంటలలో దేశం విడిచి వెళ్ళవలసిందిగా ఉరుగ్వేయన్ ప్రభుత్వం సోవియట్ దౌత్య ప్రతినిధిని, రష్యా దౌత్య కార్యాలయంలోని మరి ఇద్దరు అధికారులను ఆదేశించింది.

విదేశాంగ మంత్రి పెపిషియో. అంతరంగిక శాఖమంత్రి ఎదుర్కొ బిమెనెజ్‌డి అరెచ్చాపాలో సంప్రతించిన అనంతరం ప్రెసిడెంట్ జోర్జి పచెకో ఈ నిర్ణయం గైకొన్నారు.

పుష్కరాల సందర్భంలో రైళ్ళ సౌకర్యం

దక్షిణకేంద్ర రైల్వే ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 25— కృష్ణా పుష్కరాల సందర్భంగా విజయవాడలో అక్టోబరు 12 నుంచి 16 వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు హాజరయ్యే యాత్రికులు రద్దీని తట్టుకునేందుకు దక్షిణ కేంద్రరైల్వే విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్టు, నేడిక్కడ విడుదలచేసిన పత్రికా ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

గుంటూరు-బందరు, గుంటూరు—నరసాపూర్, విజయవాడ-వాల్తేరు, గూడూరు—కాకినాడ మధ్య నడిచే ప్యాసింజరు రైళ్ళకు అదనపు బోగీలను తగిలిస్తారు. రాజమండ్రి-ఏలూరు ప్యాసింజర్ రైలును పుష్కరాల సందర్భంలో విజయవాడవరకు పొడిగిస్తారు. అదనపుసౌకర్యం కలిగిస్తారు.

కాకినాడపోర్టు—విజయవాడ—ఒంగోలుల మధ్య, నరసాపూర్— విజయవాడ—గుంటూరుల మధ్య ప్రత్యేక రైళ్ళను నడుపుతారు.

విజయవాడలో అదనపు బుకింగ్ కార్యాలయాలను, ఎంక్వైరీ కార్యాలయాలను, తాత్కాలిక విశ్రాంతి షెడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

"చల్లనినీడ" పోటీ ఫలితాలు

మద్రాసు, సెప్టెంబర్ 24— జనరంజని వారి "చల్లని నీడ" చిత్రంపై నిర్మాతలు నిర్వహించిన వ్యాసాల పోటీలో పెక్కుమంది పాల్గొన్నా, న్యాయ నిర్ణేతలు నిర్దేశించిన సమాధానాలు ఎవ్వరు పంపలేక పోయారని నిర్మాతలు ప్రకటిస్తున్నారు. అయితే, నిర్ణయించిన న్యాయనిర్ణేతల సమాధానాలకు చేదుపగా పంపిన శ్రీమతి సి. హెచ్. విజయ,(విజయవాడ)శ్రీ వర్షతనేని శివరామ్(విజయవాడ)లకు బహుమతిగా నిర్ణయించిన వెయ్యినూట పదహార్లను దసరా నాటికి చెరిసగం పంపనున్నట్టు నిర్మాతలు వెల్లడించారు.

(1వ పేజీ తరువాయి)

ప్రథమ చికిత్స చేసిన తరువాత ఆ ఉద్యోగిని ఇంటికి పంపించినట్టు కూడా ఆయన చెప్పారు.

అక్కౌంటెంట్ కార్యాలయంలో బైఠాయింపు సమ్మె

తమ సంఘ నాయకులపైన, ఇతర ఉద్యోగులపైన ప్రభుత్వం అమలు జరుపుతున్న నిర్బంధ చర్యలకు నిరసనగా అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయంలోని, దానికి అనుబంధ కార్యాలయాలలోని రెండు వేల మందికిపైగా ఉద్యోగులు నేడు భోజన విరామ సమయం అనంతరం కార్యాలయాల నుంచి వాకౌట్ చేసి, కార్యాలయాల బయట బైఠాయించారు.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యను ఖండిస్తూ కార్యాలయ ఆవరణలో పోస్టర్లు వేశారు. సాయంత్రం వరకు వారు కార్యాలయాల వెలువలనే బైఠాయించారు.

నగరంలోని తంతి తపాలా ఉద్యోగులు మొత్తం బైఠాయింపు సమ్మె చేశారు. ఆర్. ఎం. ఎస్, ఉద్యోగులు అందరూ యీ సమ్మెలో పాల్గొన్నారు, అన్ని కార్యాలయాలలోను పని పూర్తిగా స్థంభించిపోయింది.

పట్టి వర్షాలో ఒక భూస్వామికి, వ్యవసాయ కూలీలకు మధ్య సెప్టెంబరు 22 వ తేదీన జరిగిన సంఘర్షణలో 14మంది గాయపడినట్టు త్రిచూర్ వార్త.

అమెరికాలో విమాన ప్రమాదం

11 మంది మృతి : 23 మందికి గాయాలు

ఒమహా, (అమెరికా) సెప్టెంబరు 24— అమెరికా విమానదళానికి చెందిన కె. సి. 135 స్ట్రాటో టాంకర్ నేటి ఉదయం పేక్‌టీవి వద్ద కూలిపోవడం మూలంగా పదకొండు మంది చనిపోయినట్టు విమానదళాధికారుల కేంద్ర కార్యాలయం తెలియజేసింది. ఆ విమానంలో 56 మంది ఉన్నారు.

ఆ విమానం అత్యవసరంగా భూమిపై దిగుతున్న సందర్భంలో జరిగిన ప్రమాదంలో మరి ఇరవై మూడు మంది గాయపడినట్టు కేంద్ర కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

విమానంలో ఉన్నవారందరూ విమాన దళానికి చెందినవారే. ఇతర దేశాలనుంచి స్వదేశాలకు తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

పాట్నా సమీపంలో రైలు ప్రమాదం

ఒకరి మృతి: అయిదుగురికి గాయాలు

పాట్నా, సెప్టెంబరు 24— బిహారీయా-సమస్తిపూర్ ప్యాసెంజరు రైలు ఇక్కడకు సుమారు 198 కిలో మీటర్ల దూరంలోవున్న నయానగర్ రైల్వేస్టేషన్‌వద్ద కొంతమంది ప్రజలపైగా పోవడం మూలంగా ఒక వ్యక్తి మరణించినట్టు, మరి అయిదుగురు గాయపడినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

అనటోలియాలో భూకంపం

ఒక స్త్రీ దుర్మరణం

ఇస్తాంబుల్, సెప్టెంబరు 24— తూర్పు అనటోలియాలో నేడు తీవ్రమైన భూకంపం సంభవించింది. భూకంపంలో ఒక స్త్రీ మరణించినట్టు తొలివార్తలు సూచిస్తున్నాయి.

యు. పి. వరదలలో 63 మంది మృతి

లక్నో, సెప్టెంబర్ 24— ఉత్తర ప్రదేశ్‌లో మరొక నలుగురు వరదలలో మరణించారు. దీనితో వరదలలో మొత్తం 63 మంది మరణించారు.

200 పశువులు కూడా మరణించాయి.

"కాంగ్రెస్ ఏ పార్టీతో కలియబోదు"

పంజాబ్ మధ్యంతరం ఎన్నికలలో తమ విధానంపై శ్రీ నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—

పంజాబ్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఏ ఇతర పార్టీతో కూడా పొత్తు కుదుర్చుకొనబోదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం ముగిసిన పిదప పత్రికల వారితో మాట్లాడుతూ, "కాంగ్రెసు పంటరిగానే పోటీ చేయగలదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

అకాలీలతోగాని లేదా ఏ ఇతర పార్టీతో గాని పొత్తుకలిపే అవకాశాలను ఏ పక్షమూ సూచించలేదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

పి. సి. సి. సమావేశాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు ఏర్పాటు చేశారు. మధ్యంతరం ఎన్నికలలో పార్టీ అధ్యక్షుల ఎన్నికకు పార్టీ ప్రచారానికి సంబంధించిన విషయాలను ఈ సమావేశంలో చర్చించారు.

చర్చలలో తమ "వ్యక్తిగత భావాలను" వ్యక్తం చేయడానికి సభ్యులందరికీ అవకాశం ఇవ్వడం జరిగిందని శ్రీ నిజలింగప్ప చెప్పారు. వ్యక్తిగత విభేదాలను విస్మరించి, పార్టీ శ్రేయస్సుకు సమైక్యంగా కృషి చేయగలమని సభ్యులు హామీ ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు.

పంజాబ్ మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ విజయానికి మనస్ఫూర్తిగా కృషి చేయగలమని సభ్యులు వాగ్దానం చేశారని ఆయన చెప్పారు

పార్టీలోని విభిన్న వర్గాలమధ్య వున్న విభేదాలు విన్న సమావేశంలో వ్యక్తమైనట్టు తెలుస్తున్నది. కొందరు సభ్యులు ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీలో తమకు విశ్వాసం లేదని ప్రకటించారు.

ఎలెక్షన్ కమిటీని పునర్వ్యవస్థీకరించాలని వారు సూచించారు.

మధ్యంతర ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల విషయమై తమ సిఫారసులను నవంబర్ నెలాఖరుకల్లా ఎంపికచేయనున్నట్టు కాంగ్రెసు అధ్యక్షునికి పంజాబ్ కాంగ్రెసు తెలియజేసింది.

ఇండియా, రుమేనియాల ఒప్పందం

పన్నుల విధింపుపై

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25—అంతర్జాతీయ మార్గాలపై విమాన, నౌకా యానాల నిర్వహణ సంస్థలపై రెండు పర్యాయాలు పన్నుల విధింపును తొలగించడానికి ఉద్దేశించిన ఒప్పందంపై నేడు ఇండియా, రుమేనియాలు సంతకాలుచేశాయి.

ఒప్పందంపై ఇండియా తరపున కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్, రుమేనియా తరపున ఢిల్లీలో రాయబారి అయారెల్ అరెలెస్కూ సంతకాలుచేశారు.

ఇరిపాకలో హరిజనుల ఇండ్లస్థలాలకు పట్టాలు

పెద్దాపురం, సెప్టెంబరు 25— రంగంపేట పంచాయతీ సమితికి చెందిన ఇరిపాకలోని 83 హరిజన కుటుంబాలకు పెద్దాపురం తహశీల్దారు శ్రీ దెందులూరి సూర్యనారాయణ ఇండ్ల స్థలాలకు మొన్న పట్టాలను ఇచ్చారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ జ్యోతుల పాపారావు సభకు అధ్యక్షత వహించారు.

మద్రాసు, సెప్టెంబరు 25—సదరన్ రైల్వే మజ్దూర్ యూనియన్ తరపున కార్యదర్శి దాఖలు చేసిన రిట్‌పిటిషన్‌ను నేడు మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ పి. ఎస్. కైలాసం విచారణకు తీసికొన్నారు.

తమ యూనియన్ గుర్తింపును ఉపసంహరించుకొంటూ సెప్టెంబర్ 21వ తేదీన సదరన్ రైల్వే జనరల్ మేనేజర్ జారీ చేసిన ఉత్తరువు చెల్లనేరదని ఈ పిటిషన్ సవాలు చేస్తున్నది.

ఇండియాలో ఎరువులకు విశేషంగా గిరాకీ

కొత్త ఫ్యాక్టరీల నిర్మాణాన్ని సత్వరమే పూర్తిచేయాలని నిపుణుల బృందం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—

రానున్న అయిదేళ్ళలో పెరుగుతున్న ఫెర్టిలైజర్ అవసరాలను తీర్చడానికి కొత్త ఫ్యాక్టరీలను స్థాపించే కార్యక్రమాన్ని త్వరలో పూర్తిచేయాలని చతుర్థ ప్రణాళిక పరిశీలక బృందం సిఫారసు చేసింది.

దేశంలో నత్రజని ఎరువులను గిరాకీ ఈ ఏడాదిలో 17 లక్షల టన్నుల నుంచి 1973-74 లో 37.3 లక్షల టన్నుల వరకు పెరగవచ్చునని, అదే విధంగా పాస్ఫేట్, పొటాష్ ఎరువులకు కూడా గిరాకీ రెట్టింపు కాగలదని ఈ బృందం అంచనా వేసింది.

ఇప్పటికి ఆమోదించిన, పరిశీలనలో వున్న అన్ని ప్రాజెక్టులు పూర్తిఅయినప్పుడే 1973-74 నాటికి నత్రజని ఎరువుల ఉత్పత్తిని 35 లక్షల మేరకు పెంచడం సాధ్యంకాగలదని ఈ పరిశీలక బృందం తన వివేదికలో పేర్కొన్నది.

ఇప్పటి ఫ్యాక్టరీలలో ఇరవై లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయడం సాధ్యమని ఆ వివేదిక తెలియజేసింది.

కొత్త ఫ్యాక్టరీల నిర్మాణం శీఘ్రంగా జరిగినప్పటికి చతుర్థ ప్రణాళికా కాలంలో 790 నుంచి 1,580 కోట్ల రూపాయల విలువగల రసాయనపు ఎరువులను దిగుమతి చేసికొనవలసి రాగలదని ఆ వివేదిక ప్రకటించింది.

అనుకొన్న ప్రకారం ఉత్పత్తి కార్యక్రమం కొనసాగినప్పటికీ ఇండియా తన అవసరాలను తీర్చుకొనడానికి చతుర్థ ప్రణాళిక అఖరి సంవత్సరంలో 120 కోట్ల రూపాయల విలువగల ఫెర్టిలైజర్లను దిగుమతి చేసికొనవలసి వుంటుందని కూడా వివేదిక సూచించింది.

హెచ్చు రాబడివిచ్చే విత్తనాల సమేతంగా వివిధ రకాల పైర్లను పండించగల ప్రాంతాల ఆధారంగా రానున్న అయిదేళ్ళ రసాయనపు ఎరువుల అవసరాల గురించి బృందం తన అంచనాలను రూపొందించింది.

ఎరువుల వాడకాన్ని పెంపొందించడానికి అటు పంపిణీ సంస్థలకు, ఇటు రైతులకు తగినంత ఋణ సహాయాన్ని అందజేయలేకపోవడం ముఖ్య ప్రతిబంధకంగా వున్నట్టు ఈ బృందం అభిప్రాయపడింది.

శ్రీ వెంకటప్పయ్య కమిటీ సూచనల ప్రకారం మొత్తం పరపతి అవసరాలు 1969-70 లో 390 కోట్ల నుంచి 1973-74లో 760 కోట్లవరకు పెరగగలవు.

ఎరువుల ఆర్థిక సహాయ సంస్థను, ఎరువుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలన్న కమిటీ సూచనను ఈ బృందం సమర్థించింది.

ఎరువుల అమ్మకాన్ని ప్రోత్సహించడానికి వర్తకులకి లభించే నామమాత్రమైన లాభం మొత్తాన్ని పెంచాలని కూడా అది సిఫారసు చేసింది.

ఢిల్లీలో తంతి తపాలాఉద్యోగుల సమ్మె స్థితి

అనేక మంది కొత

తొగరుపేట ప్రాజెక్టు నిమిత్తం అభివృద్ధి పన్ను

చెల్లించడానికి రైతులు సిద్ధంగా వున్నట్టు శ్రీ రత్నసభాపతి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 25—

కడప జిల్లాలో 11 వేల ఎకరాలను సాగుచేయగల తొగరుపేట ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజలు అభివృద్ధి పన్ను చెల్లించడానికి సిద్ధంగా వున్నారని శాసనసభ్యులు శ్రీ రత్నసభాపతి ప్రకటించారు

కడప జిల్లాలో ముఖ్యంగా రాయచోటి, రాజంపేట, బద్వేల్ తాలూకాలలో తీవ్ర దుర్భిక్ష స్థితి ఏర్పడిందని ఆయన రెవిన్యూ మంత్రికి సమర్పించిన ఒక మెమొరాండంలో చెప్పిందారు.

మెమొరాండంలో జిల్లా స్థితి గురించి, ముఖ్యంగా రాజంపేట తాలూకాస్థితి గురించి ఆయన పూర్తి వివరాలు ఇచ్చారు.

30 వేల ఎకరాలకుగాను వెయ్యి ఎకరాలలో మాత్రమే ఈ సంవత్సరం పంటలు వేయడం జరిగిందని ఆయన చెప్పిందారు.

చెయ్యేరునది క్రింద వున్న నీటివనరులన్నీ ఎండిపోయాయనీ, మరమ్మతులు దాల త్వరగా చేయవలసి వున్నదని ఆయన చెప్పారు.

అత్యవసర ప్రాతిపదికపై సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలనిన్న తరహా నీటి వనరులకు మరమ్మతులు చేయించాలని శ్రీ రత్నసభాపతి వివరించారు.

అనేక గ్రామాలలో ముఖ్యంగా రాజంపేట, చర్కంపేట, కోడూరు గ్రామాలలో త్రాగే నీటికి ఎద్దడిగా వున్నదని. బావులు లోతు చేయించడం, లారీలద్వారా నీరు సరఫరా చేయడంవంటి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టాలని ఆయన సూచించారు.

350 చౌక డిపోలు తెరవాలని ఆయన మరొక సూచన చేశారు.

"రిటైర్ అయిన వెంటనే పెన్షన్"

రాజమండ్రి మునిసిపల్ టీచర్ల సంఘం సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 25— స్థానిక మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్స్ ఉపాధ్యాయుల సంఘం అయిదవ వార్షికోత్సవం మొన్న ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతన జరిగినది. సంఘం కార్యదర్శి శ్రీ కె. ఎస్. ప్రకాశరావు మంత్రికి స్వాగత వచనం సమర్పించారు. మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు సభను ప్రారంభించారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. వి. పి. వి. కె. సత్యనారాయణరావు ప్రసంగిస్తూ, ప్రజల ఓట్లతో ఎన్నా ప్రతినిధులయిన వారే తమకు ఇష్టంలేని మాస్టర్లను ట్రాన్స్‌ఫర్లు చేయించడానికి చేసే ప్రయత్నాలను విమర్శించారు.

మునిసిపల్ మాజీ సెక్రటరీ శ్రీ కోట మూర రంగారావును, ప్రస్తుత కార్యదర్శి శ్రీ పి. జయరాంను సంఘంవారు సూచన వస్త్రాలతో సత్కరించారు.

సంఘం అధ్యక్షులు శ్రీ కాకరాల కామేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

ఉపాధ్యాయులు రిటైర్ అయిన చాలా కాలానికికాని పెన్షన్ సౌకర్యాలను పొందలేకపోతున్నారని. రిటైర్ అయిన వెంటనే పెన్షన్ ఇప్పించడానికి తగిన పర్యాలను తీసికోవలసినవని ప్రభుత్వానికి సూచిస్తూ సభలో తీర్మానించారు.

1965 ఏప్రిల్ రెండవ తేదీ తరువాత విరమించిన ఉపాధ్యాయులపర్యీసు "తాత్కాలికం" అనే నెపంతో పర్మనెంట్ పోస్టులో పని చేస్తున్నా రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికి ప్రొబేషన్ డిక్లేర్ చేయడం కాని ఇంక్రిమెంట్లు ఇవ్వడంకాని జరగడం లేదని. హరి సర్వీసును రెగ్యులైజ్ చేసి ఇంక్రిమెంట్లను ఇప్పించవలసినవారు అభ్యర్థించారు.

ఉపాధ్యాయుల పనిని విరమణ వయస్సు 60 సంవత్సరాలుగానే కొనసాగించే 2219 నెంబరుగల ఉత్తర్వును రద్దుచేయించవలసిన రిటెంచ్‌మెంటును ఏలుపుచేయడానికి, విద్యార్థులకు పెంపొందించడానికి వరుసగా 1: 30 రోలు; 1: 25 సరాసరి హాజరుగా నిర్ణయించవలసిన కోరారు.

రిటైర్‌మెంటు పోస్టులను వెంటనే భర్తీ చేయించడానికి తగు ఉత్తర్వులను చేయవలసిన. 1967 మే నెల ఒకటవ తేదీ తరువాత విరమించిన ఉపాధ్యాయులను తొలగించవలసినవే ఉత్తర్వును సవరించవలసిన కూడా వారు విజ్ఞప్తిచేశారు.

సాంఘిక సంక్షేమ శాఖ కార్యకలాపాలు

ఏలూరు హరిజనవాడలో

ఏలూరు, సెప్టెంబరు 25— ఏలూరు పట్టణంలోని ఏసుపాదపురంవద్ద రాష్ట్ర ఎస్టిటీ సాంఘిక సంక్షేమ శాఖ విభాగం వారు ఒక సభ జరిపారు.

షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాల ప్రజలు హాజరయిన ఈ సభలో ప్రభుత్వం గైకొంటున్న సాంఘిక సంక్షేమ పర్యాల గురించి ప్రముఖులు వివరించారు.

మాజీ శాసన సభ్యులు శ్రీ ఏసుపాదం, రాజేశ్వరరావులు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యకలాపాలను గురించి ప్రసంగించారు.

పశ్చిమ గోదావరి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీ కె. సాల్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, హరిజనుల విశేష స్థలాల నిమిత్తం ప్రభుత్వం ఎనిమిది లక్షలు మంజూరుచేసిందని, ఇళ్ళు కట్టుకొనే నిమిత్తం 50 వేలు ఇచ్చిందని ప్రకటించారు.

జిల్లాలో హరిజనుల సౌకర్యార్థం 145 పబ్లిక్ హాస్టల్స్, 51 సాంఘిక సంక్షేమ పాఠశాలలు వున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ వి. బాబాడు వెల్లడించారు.

నాన్ రెసిడెన్షియల్ స్కూలర్‌షిప్పుల కింద హరిజన విద్యార్థులకు 50 వేలు యిచ్చినట్టు ఆయన చెప్పారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో హరిజనులకు మంచినీటి బావుల త్రవ్వకం కోసం 20 వేల రూపాయలు, పరిశుభ్రత సౌకర్యాల నిమిత్తం 32 వందల రూపాయలు మంజూరుచేయడం జరిగిందని ఆయన చెప్పారు.

అస్పృశ్యతా నిర్మూలనను ప్రబోధించే "జయభేరి" సినిమా ప్రదర్శింపబడింది.

కావలిలో సర్కార్ ఎక్స్‌ప్రెస్

నిలుపుదలకు పురపాలక సంఘ ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

కావలి, సెప్టెంబరు 25— కావలి పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ చక్కా సత్యనారాయణగుప్తా ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"ముప్పయి వేల జనాభాతో నిరంతరం పెరుగుతున్న పట్టణం కావలి. నెల్లూరు జిల్లాలో ప్రధానమైనది. ప్రభుత్వ కార్యకలాపాలకు కూడా ముఖ్యమైన కేంద్రం. వ్యాపార దృష్ట్యా కూడ ఎంతో ప్రధానమైన పట్టణం. ఇన్నివిధాలా కూడా ఎంతో ప్రధానమైనదైన సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఇక్కడి ఆగడం లేదు. ఎంతో వత్తిడి తేగతేగా కేంద్ర దక్షిణ రైల్వేవారు తమకు ప్రయోగాత్మకంగా 1968 ఏప్రిల్ నుంచి ఆపడం మొదలుపెట్టారు."

"రాత్రిపూట మద్రాసు నుంచి వచ్చే ఓకే ఒక బండి సర్కార్ ఎక్స్‌ప్రెస్ కావలికి ఇంత ప్రాధాన్యత వున్న తాగాగా విరుదల అయిన రైల్వే టైమ్‌టేబిల్‌లో చూడగా కావలిలో సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఆగునట్టు లేదు.

"ప్రజల అవసరాల దృష్ట్యా కావలిలో సర్కార్‌ను కూడా ఆపవలసిందిగా కోరడమైనది."



శ్రీ మోదర్ల రామచంద్రరావు శతజయంత్యుత్సవాల సందర్భంగా రాజమండ్రిలోని ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యాన జరిగినసభలో ఉపన్యసిస్తున్న విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావును, సమితి అధ్యక్షుడు శ్రీఎమ్ ఎస్. దారిని చిత్రంలో చూడవచ్చు

బియ్యం మిల్లులపై నిఘా అధికారుల దాడులు

—తెనాలి మిల్లర్ల సంఘం నిరసన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, సెప్టెంబరు 25—

బియ్యం మిల్లులపై నిఘా అధికారులు తరచు దాడులు జరపడం వల్ల మొన్న ఇక్కడ జరిగిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిరసనను వ్యక్తపరచినది.

సమావేశంలో శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య. కార్యదర్శి శ్రీ ఎస్. జి. కృష్ణారావు బియ్యం డెలివరీప్రోగ్రాములను అమలుపరచే విషయంలో ఇంతవరకు ప్రభుత్వంతో జరిపిన రాయబారం విషయం గురించి తెలియచేశారు.

"ప్రతి రోజు మిల్లులమీద విజిలెన్సువారు దాడులు జరుపుతున్నారు. స్వల్పస్థాకు తేడాలకు మిల్లర్లను అరెస్టు చేయడం, సరకును స్వాధీనం చేసుకోవడంవంటి చర్యలు జరుగుతున్నాయి. ఈ విజిలెన్సువారు అవలంబించే పద్ధతులు అమలులో వున్న చట్టాలకు విరుద్ధం. అనవసరంగా మిల్లర్లు మీద హింసాకాండ జరుగుతున్నది. మిల్లర్లె చెప్పుకొనే వాదనను గుర్తించకుండా, నిఘా అధికారులు తమ ఇష్టవచ్చినట్టు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈ దాడుల వలన మిల్లర్ల పరువు ప్రతిష్ఠలు సన్నగిలడమే కాక ప్రభుత్వం బియ్యం సేకరణకు ఆటంకం కలుగుతున్నది" అని వారు తమ నిరసన తీర్మానంలో స్పష్టీకరించారు.

జిల్లా కలెక్టరు, ప్రభుత్వం తగువర్యలు తీసికొని పరిస్థితిని సరిదిద్దవలసిన, చిన్న వ్యత్యాసాలు వున్నాయని నేరారోపణలు జరిగి మిల్లర్లపై బనాయించిన కేసులను ఉపసంహరించుకొనవలసిన కోరుతూ వీరు తీర్మానించారు.

"సెప్టెంబరు, అక్టోబరు నెలలు సీరసమాసాలు, మిల్లులలో సహజంగా స్టాకులు తక్కువగా వుంటాయి. ఇంతవరకు ఈ సంవత్సరం మిల్లుల వద్ద నుంచి రెండు వంతుల బియ్యం సేకరణ జరిగినది. ఈ సేకరణ వలన మిల్లర్లు అపారమైన నష్టం పొందారు. ఈ నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి ప్రభుత్వం వారు మిల్లర్లకు ఏ విధమైన అవకాశం ఇవ్వలేదు" అని సమావేశంలో వివరించారు.

ప్రతి ఒక్క లారీ డెలివరీలకు నాలుగు ఫ్రీవర్మిట్సులో వ్యాపారం చేయడానికి ఇప్పించవలసిన జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించారు. అలా చేయకుంటే మిల్లర్లు తాము ప్రభుత్వానికి డెలివరీ ఇవ్వడంలో పొందే నష్టాన్ని భరించజాలరని స్పష్టం చేశారు

సరళమైన భాషలో భారత రామాయణాలు

కాకినాడలో శ్రీ వెంకటేశ్వర్లు గ్రంథాలను ఆవిష్కరిస్తూ మంత్రి నరసింహారావు సూచన

కాకినాడ, సెప్టెంబరు 25— మొన్న ఇక్కడి శ్రీ సూర్య కళామందిరంలో శ్రీ బులుసు వెంకటేశ్వర్లు నిర్వచనంగా వ్రాసిన ఆధ్యాత్మ రామాయణ, భారత, భాగవత గ్రంథాలను ఆవిష్కరిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు "నేటి తరంవారికి పూర్వగ్రంథాలు పూర్వభాషలో చదివి అర్థం చేసికొనే శక్తి లేదు. తీరుబడిలేదు. వీరికై అతి సరళ భాషలో వాటిని తిరిగి వ్రాసి ప్రచారం చేయాలి. సరళమైన, మధురమైన భాషలో శ్రీ బులుసు వెంకటేశ్వర్లు నిర్వచనంగా భారత, భాగవత, రామాయణాలను వ్రాసి నిజంగా మహోపకారం చేశారు" అన్నారు.

పెండింగ్‌లో శ్రీ వెంకటేశ్వర్లు రచించిన భారత, భాగవత, రామాయణాలను ఊరేగించారు.

గ్రంథావిష్కరణోత్సవం కార్యనిర్వాహకవర్గం తరపున కార్యదర్శి శ్రీ కొలా రేణుకాప్రసాద్ ఆహ్వానించారు, పుర ప్రముఖులు శ్రీ కొండా కృష్ణంరాజు, శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు ఒక్కొక్కరినీ పరిచయం చేస్తుండగా అందరిని సన్మానించారు.

అహ్వానసంఘం తరపున శాసనమండలి సభ్యులు శ్రీ పైండా వెంకటనారాయణ స్వాగతం పలుకుతూ. "శ్రీమద్రామాయణ భారత భాగవతాలను ఒక్క చేతిమీదుగా వ్రాసి ప్రకటించిన శ్రీ బులుసు వెంకటేశ్వరు కాకినాడ పౌరులుకావడం గర్వకారణమని, ఇట్టి మహాకవులకు ప్రజలు, ప్రభుత్వం, దాతలు సుఖజీవన సౌకర్యాలను కల్పించవలెనని విజ్ఞప్తి చేశారు.

"కళాపపూర్" శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సభకు అధ్యక్షతవహిస్తూ, శ్రీ వెంకటేశ్వర్లు ఎవ్వరు చెయ్యలేని పనిని సులభంగా చేశారని. వారి కవిత్వం అతిసులభమైన శైలిలో ప్రవహించినదని ప్రశంసించారు.

డాక్టరు దివాకర్ల వేంకటావధాని ఉపన్యసిస్తూ "పోతన భాగవతం అంతా వ్రాయలేదు. పోతన భక్తివశవర్తి మూలాన్నత్రికమించి సంస్కృత భాగవతానికి రెండింతలు చేశారు తెలుగు భాగవతాన్ని, పోతన భాగవతమంతా ఒక్క చేతి మీద నడవలేదు, ఒకే పాకాన పడలేదు శ్రీ వెంకటేశ్వర్లుగారు మూలాన్నత్రికమించక ఒకే సరళ సుందర శైలిలో వ్రాశారు. అనేక విషయాలలో వీరు పోతనతో తుల్యులు" అన్నారు.

"అర్ష విద్యాభూషణ" శ్రీ జటావల్లభుల పురుషోత్తం. శ్రీబులుసు పెద వెంకటేశ్వర్లు కూడా సభలో ఉపన్యసించిన పిదప శ్రీ జ్ఞానానంద కవి ప్రశంసా పద్యాలను పఠించారు.

సంయుక్త కార్యదర్శి డాక్టరు కుంట ముక్కల రామచంద్రరావు శ్రీ వెంకటేశ్వర్లుకు కార్యనిర్వాహక వర్గం తరపున అయిదు వేలు నూట నగదుహారాన్ను మంత్రి ద్వారా సమర్పించారు.

అధ్యక్షులు, ఆవిష్కరణ కర్త వెంకట్రాంపీద చెక్కించి "అర్షకవి శిరోమణి" అనే బిరుదును శ్రీ బులుసు వెంకటేశ్వర్లుకు ప్రదానం చేశారు.

శ్రీ బులుసు వెంకటేశ్వర్లు "కృతజ్ఞతాక్తి" అనే 15 పద్యాలలో తమ కృతజ్ఞతలను వెల్లడించారు.

ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ పినపాటి నరసింహమూర్తి ఈ మూడు గ్రంథాల నుంచి కొన్ని ఘట్టాలను కావ్యగానం చేశారు.

కార్యనిర్వాహక వర్గం ఉపాధ్యక్షులు శ్రీ దంటు భాస్కరరావు వందన సమర్పణంతో సభ జయప్రదంగా ముగిసినది.

గాంధి జయంతిలో వయోజనవిద్య

కృష్ణా జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ వారి ప్రచారం

బందరు, సెప్టెంబరు 25—కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీవారి ఆధ్వర్యాన లోకల్ లైబ్రరీలో గాంధీజీ శతజయంత్యుత్సవ కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల రెండవ తేదీనుంచి వయోజన విద్యా విధానాన్ని ప్రారంభిస్తారు.

వయోజన విద్యా తరగతుల నిర్వహణ కార్యక్రమ రూప కల్పనకు గ్రంథాలయాధికారులకు సలహాలను, ఆదేశాలను ఇవ్వడానికై నిర్ణీత కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, కార్యదర్శి శ్రీ వేమలపల్లి చంద్రశేఖరరావు."గ్రంథాలయపితామహా" శ్రీఅయ్యంకి వేంకటరమణయ్య జిల్లాలోని వివిధ కేంద్రాలలో పర్యటిస్తున్నారు.

మైసూరు దసరా ఉత్సవాలు ప్రారంభం

మైసూరు, సెప్టెంబర్ 25— కొమ్మిది రోజులపాటు జరిగే దసరా ఉత్సవాలు ప్రారంభమయినాయి.

మహారాజా జయచామరాజ వడయార్ కిరీట ధారణ ఉత్సవంతో ఇక్కడ ఈ కార్యక్రమాలు మొదలయినాయి.

సాయంత్రం ఏడు గంటలకు మహారాజా ప్యాలెస్‌కు విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్యాలెస్‌కు చెందిన పోలీసు గార్డులు పెరేడ్ జరిపారు.

దసరా ఎగ్జిబిషన్

మైసూరు, సెప్టెంబర్ 25— దసరా పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన మైసూరు దసరా ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవంచేస్తూ మైసూరు గవర్నర్ శ్రీ పాతక్ వివిధ రంగాల పురోభివృద్ధిని ఎగ్జిబిషన్ ప్రతిబింబిస్తున్నదని అభిప్రాయపడ్డారు.

ఎనిమిది దశాబ్దాల క్రితం ప్రారంభించబడిన ఈ ఎగ్జిబిషన్ ప్రజల విద్య జీవితంలో ఒక భాగమైపోయిందని, ఒక ప్రత్యేక సంస్థగా అభివృద్ధి చెందినదని ఆయన చెప్పారు. ఎగ్జిబిషన్‌లో విద్యా విభాగం ప్రదర్శనకు తగిన స్థానం వుండాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధను ఆయన ప్రశంసించారు.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ రాజశేఖరమూర్తి సభకు అధ్యక్షత వహించారు. విద్యా మంత్రి స్వాగతం చెప్పారు.

మొండూరులో బియ్యం మిల్లులపై అధికార్ల దాడి

ఏలూరు, సెప్టెంబరు 25— విజయవాడ విజిలెన్సు శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. వి. కృష్ణారావు, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ప్రకాశరావు తమ సిబ్బందితో ఇక్కడకు పదిమైళ్ళ దూరాన వున్న మొండూరులో రైస్‌మిల్లు రెన్యూలు చేసుకొనకుండా పనిచేస్తున్న రైస్‌మిల్లు మీద దాడి చేశారు.

ఈ మిల్లులోనే రెక్కంలను మించిన నిల్వలు వుండడంవలన సుమారు 30 వేల రూపాయలు కిమ్మత్తుగల ధాన్యం, బియ్యం, నూకలను స్వాధీనపరచకొని మిల్లు భాగస్వాములు ఇద్దరిని అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది.

బందరులో వర్తక సంఘం

నూతన పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

బందరు, సెప్టెంబరు 25— స్థానిక బృందావనపుర కమిషన్, హోల్‌సేల్ మర్చంట్స్ అసోసియేషన్ వార్షిక మహాసభ శ్రీ లక్ష్మీనరసింహ సోమయాజీ వైశ్య సమాజ భవనంలో సంఘం అధ్యక్షులు శ్రీ కాకేపల్లి శ్రీరామశాస్త్రి అధ్యక్షతన జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది వారిని పాలకవర్గం సభ్యులుగా ఎన్నుకున్నారు :

సర్వశ్రీ కాకేపల్లి శ్రీరామశాస్త్రి, వేమూరి వెంకటేశ్వర్లు, కొల్లూరి రామకృష్ణారావు, దింటకుర్తి అచ్యుతరావునాయుడు, ఆత్మూరి ధనుంజయరావు, తుళ్ళూరి రాజారావు, కొనకళ్ళ వెంకటేశ్వర్లు, బొరిశెట్టి మాధవరావు, తాడేపల్లి మాధవరావు, దేసు లక్ష్మీకాంతరావు, తాడేపల్లి బాలకృష్ణమూర్తి.

రోడ్డు రోమియోల బెడద

బందరు, సెప్టెంబరు 25— ఆడపిల్లలు పాఠశాలకు వెళ్ళే మార్గాలలో కొంతమంది రోడ్డు రోమియోలు వారిని అడ్డగించి, అసభ్యకరమైన చేష్టలు చేస్తున్నారని, వారి బారినుంచి తగు రక్షణ కల్పించవలెనని స్థానిక సంరక్షక సంఘంవారు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల సమావేశం

బందరు, సెప్టెంబరు 25—ఇటీవల రాష్ట్రప్రభుత్వం విడుదలచేసిన పదవ తరగతి మాదిరి ప్రశ్నల పత్రాలగురించి చర్చ జరపి, పరీక్షా ఫలితాలను ప్రభుత్వ విద్యాశాఖకు తెలియచేయడానికి స్థానిక నిటీటీర్స్ అసోసియేషన్ ఆర్జి కారొనేషన్ ఉన్నత పాఠశాల భవనంలో ఉపాధ్యాయుల సమావేశం మొన్న జరిగినది.

సమావేశానికి జిల్లా విద్యా పరిశీలకుడు శ్రీ వర్సల వెంకయ్య అధ్యక్షత వహించారు.

సాహిత్య సమ్మేళనం

తెలుగు భాషా పరీక్షా ఫలితాలు

విజయవాడ, సెప్టెంబరు 25— అఖిల భారతీయ సంస్కృత సాహిత్య సమ్మేళనం వారు గత ఆగస్టులో నిర్వహించిన తెలుగు సాహిత్య పరీక్షలలో ఈ కింది రిజిష్టరు నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయినట్టు ఆంధ్రకార్యాలయాధ్యక్షులు శ్రీ మల్లెల వెంకటేశ్వర్లు తెలియజేశారు:

సాహిత్యాచార్య

ప్రథమ శ్రేణి : 1 2 5 6 8 11 12 15 17 18 20 23 24 27 28 31 34 37 38 41 42 44 47 51 53 55 58 62 66 67.

ద్వితీయశ్రేణి: 3 4 7 9 10 13 14 16 19 21 22 25 26 29 30 32 33 35 36 39 40 43 45 46 48 49 50 52 56 57 59 63 64 65.

సాహిత్య విశారద

ప్రథమశ్రేణి : 1060 నుండి 1064 1067 1069 1072 1077 1078 1080 1083 1084 1085 1088 1089 1092 1093 1096 1097 1100 1103 1106 1107 1109 1111 1114 1115 1121 1122 1124 1126 1128 1130 1132 1133 1136 1139 1142 1145 1146.

ద్వితీయ శ్రేణి : 1056 నుండి 1059 1066 1068 1070 1071 1073 1074 1079 1081 1082 1086 1087 1090 1091 1094 1095 1098 1099 1101 1102 1104 1105 1108 1110 1112 1113 1116 1117 1118 1119 1120 1123 1125 1127 1129 1131 1134 1135 1137 1138 1140 1141 1143 1144 1147.

సాహిత్య పరిచయ

ప్రథమ శ్రేణి : 132 133 138 139 142 143 146.

ద్వితీయ శ్రేణి: 130 131 134 135 140 141 147 148.

తృతీయ శ్రేణి: 136 137 144 145 149 150.

సాహిత్య ప్రవేశిక

ప్రథమ శ్రేణి : 58 59 62 66 67 73 74 79 80

ద్వితీయ శ్రేణి : 60 61 63 68 71 72 77 78 83 84

తృతీయ శ్రేణి : 64 65 69 70 75 76 81 82 85

శ్రీ ఎం. వెంకట్రామయ్య మృతికి విజయవాడలో సంతాపం

విజయవాడ, సెప్టెంబరు 25— మొన్న ఇక్కడి సీతన్నపేట శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు సేవాదళం సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ కొత్తపల్లి నరసింహమూర్తి అధ్యక్షతన జరిగినది.

శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య అకాల మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించి, రెండు నిమిషాలు మౌనం వహించారు.

శ్రీ వెంకట్రామయ్య ప్రజాసేవ గురించి కార్యదర్శి శ్రీవడాల వెంకటేశ్వర్లు, సర్వశ్రీ కరోతి చినపైడియ్య, వోళ్ళ వెంకట అప్పారావు, గడ్డం వీరయ్య, వల్లా నరసింహారావు ఉపన్యసించారు. శ్రీ సందకమూర్తి అభివందనలతో సభ ముగిసినది.

ఆకాశవాణి

శుక్రవారం సెప్టెంబరు 27

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గము, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, ఫిల్మ్ సంగీతం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లములో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 2.01 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లములో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గేయాలు, 6.30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 క్రాంతిపథం, 8.00 సాహిత్యనందిని, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం,మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీ మార్గం, 7.40 స్వరవల్లరి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30. ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7.00 తెలుగులోవార్తలు 7.15 విజ్ఞాన వీచిక, 7.30 చిత్రగీతం, 7.45 క్రాంతిపథం, 8.00 సాహిత్యనందిని, 8.30 సంగీతరూపకం, 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 ఢిల్లీ నుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోసై)

మ॥2.00 శాస్త్రీయసంగీత,2.10 ఉర్దూలో వార్తలు, 2.30 బయాస్, సా॥ 8.00 శాస్త్రీయ సంగీత, 8.45 సుగం సంగీత, 9.00 చిత్రపథి, 9.15 ఉర్దూలో వార్తలు 9.30 ఉర్దూలో కార్యక్రమం' 10.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.30 గాంధీ అంజలి, 7.55 విరామ సంగీతం, 8.00 రాగం, తానం, పల్లవి, 8.45 చిత్రగానం, 9.15 గాత్రం 9.45 వాద్యసంగీతం: వయోలిన్, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.00 శ్రీలకార్యక్రమం, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, 5.30 సంగీత పాఠం, 6.00 విరామసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, 6.45 పేయర్ విరప్పన్ 7.30 వ్యవసాయదారులకు, 8.00 ప్రసంగం, 8.45 నగర్ వళం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 జనగణమన, ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం,మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంజలి గీతం, 8.00 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 చిత్రగానం, 8.00 అంజలి, 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

జీవవాక్యం

శిథిలమైన గాంధి విగ్రహం

ఇక్కడి గాంధీపార్కు, గ్రంథాలయం ముఖద్వారం ముందు జాతిపిత గాంధీజీ విగ్రహం వున్నది. సుమారు ఎనిమిదేళ్ళ నుంచి ఈ విగ్రహం కాళ్ళు, చేతులు విరిగిపోయి కతిలావస్థలో వుండి చూపరులకు అసహ్యకరంగా కనిపిస్తున్నది.

పట్టణంలో అతిముఖ్యమయిన కార్యాలయం కూడలిలో ఆ దుస్థితిలో జాతిపిత విగ్రహం వుండడం శోచనీయం.

బాధ్యులయినవారు వెంటనే శ్రద్ధ వహించి ఆ విగ్రహం స్థానే మరొక కొత్త విగ్రహాన్ని తెచ్చి ప్రతిష్ఠింపచేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

ఎం. పుల్లయ్య,
జనగామ, వరంగల్లు జిల్లా.

హిందీ పుస్తకాలు

12 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్లేవారికి నేటి వరకు హిందీ పాఠ్య గ్రంథాలరాలేదు. పాఠశాలలు తెరచి మూడు నెలలయినా, క్వార్టర్లీ పరీక్షలు జరుగుతున్నా 12 వ తరగతి హిందీ పుస్తకం విద్యార్థులు కొనకపోవడం శోచనీయం.

గోవాడ నిరీక్షణరావు,
మునిసిపల్ కౌన్సిలరు, బందరు.

ఉపాధ్యాయులకు స్వల్పకాలపు శిక్షణ

సెకండరీ గ్రేడ్ టీచరు, డ్రాయింగ్ మాస్టరు లేక ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచరు, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టరుగా పనిచేసే ఉపాధ్యాయులు బి.ఎ. డిగ్రీ పొందిన తరువాత బి. ఇడి కి స్వల్ప కాలపు శిక్షణ అయిదు నెలల కాలం వెళ్ళి చదువుకొనే అవకాశం కల్పించారు. ఆ కాలాన్ని డ్యూటీ పీరియడుగా లెక్కించి పూర్తి వేతనం ఇచ్చే సౌకర్యం కూడా ప్రభుత్వంవారు కల్పించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఎందరో డ్రాయింగు మాస్టర్లు, పి. ఇ. టి. మాస్టర్లు, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లు డిగ

డాక్టర్ సుబ్బరాజుకు రాష్ట్రప్రభుత్వం గ్రాంట్

హైదరాబాద్, సెప్టెంబర్ 25— "పెనిసిలిన్ నాటేటమ్" పేరుగల భయంకర వ్యాధుల వ్యాప్తిని నిరోధించడానికై శక్తివంతమైన హోమియోపతి ఔషధాన్ని కనిపెట్టినందుకు డాక్టర్ టి. సుబ్బరాజుకు రాష్ట్ర ప్రభుత్వం రు 5 వేల గ్రాంటును మంజూరు చేసినది.

డాక్టర్ రాజు భీమవరానికి చెందిన వ్యక్తి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వివేక్ నగర్‌లో ఉంటున్నారు. 25 సంవత్సరాలుగా హోమియోపతి వైద్యం చేస్తున్నారు. వారు పెన్సు సంవత్సరాలపాటు పరిశోధన అనంతరం "పెనిసిలియన్ నాటేటమ్"అనే పుస్తకాన్ని కూడా వ్రాశారు.

విజయవాడ పౌరులు సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నది.

26-9-68 నుండి
శ్రీ లీలామహల్ — విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆట కూడా కలదు
ఆది నుంచి అంతంవరకూ మిక్కు భయ. సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తే బ్రహ్మాండమైన సాహసిక చిత్రం!

ప్రచండ మొనగాడు
(ఈస్ట్‌మన్ కలర్ — టోటస్కోప్)
a Premier Film Exchange (Madras) Release.

మెక్సికో ఒలింపిక్స్

ఇండియా తరపున 36 మంది సభ్యుల బృందం పాల్గొనే అవకాశం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 25— అక్టోబరు 12 వ తేదీన ప్రారంభం కానున్న మెక్సికో ఒలింపిక్ గేమ్స్‌లో ఇండియా తరపున 36 మంది సభ్యులగల బృందం పాల్గొనడానికి దాదాపు నిశ్చయమైనట్టు తెలుస్తున్నది.

ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాభాలీంద్రసింగ్ నిన్న కేంద్ర విద్యాశాఖ స్టేట్‌మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మెక్సికో ఒలింపిక్స్‌లో ఇండియా తరపున పాల్గొనేజట్టు రుది జాబితా గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

28 మంది క్రీడాకారుల ఎన్నిక విషయమై పూర్తి అంగీకారం కానవచ్చింది. అయితే ఇద్దరు అధికారుల ఎన్నిక(ఇప్పుడు ఎనిమిది మంది వున్నారు) ఇంకా నిర్ణయించవలసి వుంది.

ఎథెలెటిక్ కోచ్ కెన్‌బాకెన్ పేరును, తొలుత జాబితాలో వున్న శ్రీ జీ. లక్ష్మణ్ స్థానే సూచించినట్టు తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికాలో ఎం. సి. సి. పర్యటన రద్దు

లండన్, సెప్టెంబర్ 25— దక్షిణాఫ్రికాలో తమ క్రికెట్ పర్యటనను రద్దుచేసుకొన్నట్టు ఎం. సి. సి. నిన్న అధికారరీత్యా ప్రకటించింది.

నిన్న ఇక్కడ జరిగిన ఎం. సి. సి. కమిటీ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం గైకొనడం జరిగింది.

దక్షిణాఫ్రికా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీ అర్థర్ కాయ్, శ్రీ జాక్ ఛెప్మాన్‌లతో చర్చలు జరిపిన పిదప ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

విజయవాడలో చతురంగపు పోటీలు : శ్రీ రాఘవరెడ్డిచే ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 25— ఇటీవల ఇక్కడ సౌత్ ఇండియన్ అసోసియేషన్ ఏర్పాటు చతురంగపు పోటీలు (టీపెన్)కు పి. రజ్జు డి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ టి. వి. రాఘవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ పోటీలలో 20 మంది పాల్గొన్నారు. సీరీలో శ్రీయుతులు డి. వి. రంగారావు, ఎస్. విశ్వపతి, జి. కుటుంబరావు, వి. ఎన్. నారాయణ కూడా వున్నారు.

విజయవాడలో జరిగిన సౌత్ జోన్ బిల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలో ప్రథమ బహుమతిని శ్రీమతి ప్రభాకరరావు (కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ సతీమణి) నుంచి స్వీకరిస్తున్న సౌత్ ఇండియన్ (బిల్డ్ అసోసియేషన్ కెప్టెన్ శ్రీ ఎస్. రామరత్నం

క్రీడాభిరామం

సీనియర్ డివిజన్ జోనల్ క్రికెట్ ఫైనల్

హైదరాబాద్‌పై మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతో సికింద్రాబాద్ విజయం

హైదరాబాద్, సెప్టెంబర్ 25—

సికిందరాబాద్ జింఖానా గ్రౌండ్సులో జరుగుతున్న సీనియర్ డివిజన్ జోనల్ క్రికెట్ ఫైనల్‌లో నిన్న సికిందరాబాద్ జట్టు విజయం పొందినది.

మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యంలో సికిందరాబాద్ హైదరాబాద్‌పై గెలుపొందడం జరిగింది.

మొన్న ఆట ముగిసేసరికి ఆరువికెట్ల నష్టానికి 282 పరుగుల స్కోరులోవున్న హైదరాబాద్ నిన్న 40పరుగులను మాత్రమే పాండింద గలిగింది. 147 పరుగులలో బ్యాటింగ్ చేస్తున్న సుల్తాన్‌సలీం ప్రకాష్ భండారీ చేతిలో పట్టబడ్డాడు, మరొక బ్యాట్స్‌మన్ ముంతాజ్‌హుస్సేన్ 41 పరుగులను పాండించాడు. అయితే హుస్సేన్ అవుట్ కాలేదు.

సికిందరాబాద్ జట్టు ఆట ముగిసేసరికి ఆరువికెట్ల నష్టానికి 113 పరుగులను స్కోరు చేసింది.

సికిందరాబాదు జట్టులో బాలకృష్ణన్ అత్యుత్తమంగా బౌలింగ్ చేసి 51 పరుగులకు అయిదు వికెట్లను వశం చేసుకొన్నాడు.

స్కోరు వివరాలు

సికిందరాబాద్:— తొమ్మిది వికెట్లకు 420 పరుగులకు డిక్లేర్డ్ (వికెట్ నష్టానికి 143 పరుగులు, (ప్రహ్లాద్‌సింగ్ 50, (ప్రాణ్‌జోషీ 32 సంతోష్‌రెడ్డి 29. ఆలౌట్ రెండు వికెట్లకు 13, కరీం 2 వికెట్లకు 50).

హైదరాబాద్:— 322 పరుగులు (సుల్తాన్ సలీం 164, ముంతాజ్‌హుస్సేన్41, నాటౌట్ ముక్తులీ అలీఖాన్ 40, మజర్ అలీబేగ్ 31. బాలకృష్ణన్ అయిదు వికెట్లకు 57, హామీద్ ఖాన్ రెండు వికెట్లకు 126.)

ఆసియన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇండియాకు ఓటమి

జకర్తా, సెప్టెంబర్ 25— ఇక్కడ జరుగుతున్న లొమ్మిదవ ఆసియన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్‌లో ఇండియా ఓటమి పొందింది.

పురుషుల సింగిల్స్‌లో థాయ్‌లాండ్ 5-3 స్కోరుతో ఇండియాపై గెలుపొందగా, పురుషుల జూనియర్స్ సెమీఫైనల్స్‌లో ఇండోనేసియా 3.0 స్కోరుతో ఇండియాను ఓడించింది.

పురుషుల సింగిల్స్‌లో, జూనియర్ మ్యాచ్‌లలో జపాన్, ఇండోనేసియాలు ఫైనల్స్‌కు చేరుకొన్నాయి.

జపాన్ 5.1 స్కోరుతో ఫిలిప్పీన్స్‌పై ఓడింపగా, ఇండోనేసియా 5-2 స్కోరుతో దక్షిణ కొరియాను ఓడించి ఫైనల్స్‌కు చేరుకొన్నది.

జూనియర్ సెమీ ఫైనల్‌లో జపాన్ 3.0 స్కోరుతో దక్షిణ కొరియాను ఓడించింది.

ఎమ్. సి. సి. క్రికెట్ జట్టు

ఇండియా, పాకిస్తాన్‌లలో పర్యటించే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— విస్తృత కార్యక్రమం ప్రకారం ఈ శీతాకాలంలో దక్షిణాఫ్రికాలో పర్యటించవలసి వున్నప్పటికి, దానిని రద్దుచేసుకొన్న దృష్ట్యా ఎమ్. సి. సి. క్రికెట్ జట్టు ఇండియా, పాకిస్తాన్‌లో పర్యటించగలదని బి. బి. సి. రేడియో నేడు ప్రకటించింది.

నిన్న లండన్‌లో జరిగిన సమావేశంలో ఇంగ్లీష్ క్రికెట్ అధికారులు ఈ మేరకు నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది. డీటైలరానను ఎం. సి. సి. జట్టులో చేర్చే విషయమై దక్షిణాఫ్రికా ప్రధాని జాన్ వార్వెస్టర్ అభ్యంతరం చెప్పిన దృష్ట్యా ఎం. సి. సి. జట్టు దక్షిణాఫ్రికాలో పర్యటనను రద్దు చేసుకున్నది.

విజయవాడలో షటిల్ కాక్ బాడ్మింటన్ పోటీలు

విజయవాడ, సెప్టెంబర్ 25— మూడవ సిటీ షటిల్ కాక్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ ఇక్కడ అక్టోబర్ రెండు నుంచి ఆరవ తేదీ వరకు సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ నిర్వహించనున్నది.

పోటీలలో పార్థానగారే వారు తమ ఎంట్రీలను శ్రీ భరద్వాజ్, టోర్నమెంట్ సెక్రటరీ, రైల్వే ఇన్‌స్టిట్యూట్, విజయవాడ చిరునామాకు పంపారు.

మొత్తం 3 బహుమతులు 12 బంగారపు గాజులు

రవీంద్ర ఆర్ట్ పిక్చర్సు

పెళ్ళాడు పెళ్ళాడు

ప్రయిజు స్కీము 26.9.68 నుండి 10.10.68 వరకు

ప్రయిజుస్కీములోపరివిగా పాల్గొనండి!
స్త్రీలకు మాత్రమే

మొదటి బహుమతి 6 బంగారపు గాజులు

రెండవ బహుమతి 4 బంగారపు గాజులు

మూడవ బహుమతి 2 బంగారపు గాజులు

సెప్టెంబరు 26 నుండి అక్టోబరు 10 వతారీఖువరకు "బంగారుగాజులు" ప్రదర్శించబడుచున్న అన్నిసినిమాకేంద్రములలో అన్నితరగతులలో స్త్రీలు కొన్నటికెట్లపైగల నెంబర్లలతో నిర్ణయింపబడిన తేదీన ప్రయిజులు నిర్ణయించబడును.

ఈ ప్రయిజు పద్ధతి స్త్రీలటికెట్లకు మాత్రమే వర్తించును.

బహుమతి పొందినవారి నెంబర్లు పత్రికల్లో ప్రకటించబడును. వివరములు ప్రదర్శనగలసినిమాకేంద్రములలో పొందవచ్చును.

స్త్రీలకు హెచ్చరిక! మీరుకొన్నటికెట్లపై నెంబరుగలభాగం మీవద్ద జాగ్రత్తగా వుంచండి.



విజయవంతమైన
ఆరోవారం
ప్రదర్శింపబడుచున్నది

దర్శకుడు: పి.యస్.రావు B.A(Lit) ✻ నిర్మాత: తమ్మారెడ్డికృష్ణమూర్తి
అందు, నైజాం: లక్ష్మీ ఆంధ్ర, సీడెడ్-జయలక్ష్మీ

గంగాధర

నేడే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం
(ఉదయం 10-30 గం॥)

మత్తెక్కించే నాట్యాలు, మధుర సంగీతం
మళ్ళీమళ్ళీ చూడాలనే కత్తియుద్ధాలతో
మైమరపించే మహోన్నత జానపద చిత్రం

నవభారత్ సినిమ్స్
అగ్నిమాల
AGNIMALA

దర్శకత్వం: జి. విశ్వనాథం
నిర్మాతలు: పి.యస్.ప్రకాశరావు, ఎ.పూర్ణచంద్రరావు
రచన: పింగళి • సంగీతం: సత్యం • కెమెరా: H.S.వేణు
నృత్యం: K.S.రెడ్డి • కళ: గోడగాంకర్

ఆంధ్రా: పూర్ణా-సీడెడ్: జయలక్ష్మి
నైజాం: విజయ డిస్ట్రిబ్యూటర్స్-మైసూర్: సుధాచిత్ర

Printed and Published by K. L. N. Prasad at Andhra Printesr Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.